
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 15 సంచిక 180 విశాఖపట్నం | బుధవారం 16 మార్చి 2022 | 8 పేజీలు | వెల : 5.00



## ఒకరు కాదు.. ఇద్దరు కాదు.. యాభై మంది..

# సిట్టింగ్ ఎమ్మెల్యేల సీట్లు గల్లంతేనా?

### సీఎం మదిలో ఉన్నదెవరు?

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లు గడువు ఉంది. అయితేనేం రాజకీయ నేతల్లో హడావిడి అప్పుడే మొదలైంది. ముఖ్యంగా ఏపీ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేల్లో యాభై మందికి ఈసారి ఎన్నికల్లో సీట్లు గల్లంతవుతున్నాయా ఇప్పుడు వైసీపీలో ఇదే గుసగుస వినిపిస్తోంది.. ఈ యాభైమంది ఎవరూ అనేదానిపై వైసీపీ ఎమ్మెల్యేల్లో హార్ట్ బీట్ పెరుగుతోంది. పార్టీ నేతల పనితీరుపై ఏపీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రహస్యంగా చేయించిన సర్వే రిపోర్టు ఇప్పుడు పార్టీ నేతల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. మరోవైపు ఎమ్మెల్యేల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికలకు ఇప్పటి నుంచే కసరత్తు మొదలెట్టేశారు ఏపీ సీఎం జగన్. అందుకే, సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే మంత్రివర్గంలోని మెజారిటీ మంత్రులను తప్పించి కొత్తవారిని అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగానే రీజనల్ కమిటీలు ఏర్పాటు చేయడం వంటివి జరుగుతున్నాయి. అయితే వీటితో పాటు మరో షాకింగ్ నిర్ణయం కూడా తీసుకున్నారట సీఎం జగన్. ఇప్పుడదే నిర్ణయం.. పార్టీ ఎమ్మెల్యేల్లో భయం పెంచుతోంది. ఓ యాభై మంది ఎమ్మెల్యేలపై సీఎం జగన్ బాగా ఫోకస్ పెట్టినట్లు పార్టీవర్గాలు చెప్పుకుంటున్నాయి. మరీ వారికి ఈసారి సీట్లు ఇవ్వకూడదని నిర్ణయించారట. పనితీరు సరిగా లేకపోవడం, అవినీతి ఆరోపణలు, నియోజకవర్గంలో ప్రజల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వంటి చాలా అంశాలపై రిపోర్టులు తెప్పించుకున్న సీఎం ఆ ఎమ్మెల్యేలకు ఈసారి అవకాశం ఇవ్వొద్దని డిసైడయ్యారంట. అయితే వాళ్లు ఎవరనేదే ఇప్పుడు ఉత్కంఠ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో వేటు పడేదెవరిపై? అనే అంశంలో ఎమ్మెల్యేలు తెగ టెన్షన్ పడిపోతున్నారు. ఆ లిస్టులో తమ పేరు ఉంటుందా? (మిగతా 2లో..)

# ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే నమ్మేలా ఉండాలి

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రసంగించారు. కల్తీసారా ఘటనపై క్లారిటీ ఇచ్చారు. అక్రమ మద్యాన్ని అరికట్టడానికి ప్రత్యేక వ్యవస్థను తీసుకువచ్చామని, రెండు సంవత్సరాలలో 13వేల కేసులను నమోదు చేశామని వెల్లడించారు. అయితే సాధారణ మరణాలపై తప్పుడు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే నమ్మేలా ఉండాలని అన్నారు. ఒక అబద్ధం చెప్పడం, గోబెల్స్ ప్రచారం చేయడం.. టీడీపీ విధానం ఇలాగే ఉందని సీఎం జగన్ ఎద్దేవా చేశారు. న సారా తాగిస్తే ప్రభుత్వ ఆదాయమే తగ్గుతుందని,దేశంలో 2 శాతం కల్తీసారా తాగి చనిపోతున్నారని అన్నారు. జంగారెడ్డి గూడెంలో సారా కాయడం సాధ్యపడుతుందా..? అని ప్రశ్నించారు. సారా కాచేవారిపై ఉక్కుపాదం మోపుతున్నామని స్పష్టం చేశారు. (మిగతా 2లో..)



## అసెంబ్లీలో కొత్త రూల్..

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో కొత్త రూల్ వచ్చేసింది. స్పీకర్ పోడియం వద్ద ప్రతిపక్షాలు చేస్తున్న నిరసనలను కట్టడి చేసేందుకు స్పీకర్ తమ్మినేని సీతారం సరికొత్త రూల్‌ను అమలోకి తెచ్చారు. ఇకపై పోడియం వద్దకు దూసుకువస్తే ఆటో మేటిక్‌గా సస్పెండ్ అయ్యే రూలింగ్‌ను తీసుకువస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. పోడియం ముందు తెలుపు, (మిగతా 2లో..)

## హిజాబ్ ధరించడం మతపరమైన ఆచారం కాదు...: హైకోర్టు



బెంగళూరు : కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో హిజాబ్ నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన వివిధ పిటిషన్లను కర్ణాటక హైకోర్టు మంగళవారం కొట్టి వేసింది. "ముస్లిం మహిళలు హిజాబ్ ధరించడం ఇస్లాం ప్రకారం ముఖ్యమైన మతపరమైన ఆచారంలో భాగం కాదు. పాఠశాల యూనిఫాం ధరించడం సహేతుకమైన పరిమితి మాత్రమే, దీనిని విద్యార్థులు అభ్యంతరం చెప్పలేరు. యూనిఫాం ధరించడంపై జీవో జారీ చేసే అధికారం ప్రభుత్వానికి ఉంది" అని హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పులో పేర్కొంది. పాఠశాల యూనిఫాం ధరించడం అనేది విద్యాసంస్థల ప్రొటోకాల్ అని, దీన్ని విద్యార్థులంతా తప్పనిసరిగా పాటించాల్సిందేనని హైకోర్టు పేర్కొంది. హైకోర్టు ఫుల్ బెంచ్ ఫిబ్రవరి 10వతేదీ హిజాబ్ పిటిషన్‌లపై విచారణను ప్రారంభించింది. రెండు వారాల పాటు వాదనలు విన్న హైకోర్టు ఫిబ్రవరి 25వతేదీన తీర్పును రిజర్వ్ చేసింది. పాఠశాల, కళాశాల క్యాంపస్‌లలో హిజాబ్‌ను నిషేధించాలనే నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం ఆమోదించింది. దీనిపై ఉడిపిలోని బాలికల ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ పిటిషన్లు సమర్పించారు. కౌంటర్‌లో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం హిజాబ్ ముఖ్యమైన మతపరమైన ఆచారం కాదని వాదించింది. దీంతో కర్ణాటక హైకోర్టు విద్యాసంస్థల్లో సంప్రదాయ వస్త్రధారణపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని కోర్టు సమర్థించింది. కాగా కర్ణాటక హైకోర్టు తీర్పుపై పిటిషనర్లు సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది.

## పాకిస్తాన్ భూభాగంలోకి భారత్ మిస్సైల్..

# దూసుకెళ్లటం దురదృష్టకరం: రాజ్‌నాథ్



ఢిల్లీ: పాకిస్తాన్ భూభాగంలోకి భారత్ మిస్సైల్ దూసుకెళ్లిన ఘటన పై పార్లమెంట్ సాక్షిగా వివరణ ఇచ్చారు కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. మిస్సైల్ యూనిట్‌లో రోజూ లాగే తనిఖీలు చేస్తుండగా.. పొరపాటున మార్చి 9న రాత్రి భారత్ మిస్సైల్ దూసుకెళ్లిందని రాజ్యసభలో కేంద్ర రక్షణమంత్రి వివరణ ఇచ్చారు. అది తర్వాత పాక్ భూభాగంలో పడినట్లు తెలిసిందన్నారు. ఈ ఘటన జరగడం విచారకమని చెప్పారు రాజ్‌నాథ్. ఈ ప్రమాదం వల్ల ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు. అయితే పాక్ ఆరోపిస్తున్నట్లు మిస్సైల్ ఘటనను.. భారత్ ప్రభుత్వం తమాషాగా తీసుకోలేదని.. చాలా సీరియస్‌గా పరిగణించామని చెప్పారు రాజ్ నాథ్ సింగ్. అందుకే పొరపాటు ఎలా జరిగిందో తెలుసుకునేందుకు.. అత్యున్నత విచారణకు ఆదేశించామని చెప్పారు. విచారణ జరిగితే.. అసలు కారణం ఏంటో తెలిసేదన్నారు రాజ్‌నాథ్. ఇక మిస్సైల్ ఘటనతో భారత క్షిపణి వ్యవస్థపై అనుమానాలు అక్కర్లేదని స్పష్టం చేశారు రక్షణ మంత్రి. భారత్ క్షిపణి వ్యవస్థ అత్యంత సురక్షితమైనదంటూ సభలో సభ్యులకు రాజ్ నాథ్ హామీ ఇచ్చారు. భారత్ భద్రతా విధానాలు, ప్రోటోకాల్‌లు ఎప్పటికప్పుడు సమీక్షించబడతాయన్నారు. భారత్ సాయుధ దళాలు సుశిక్షితమైనవని స్పష్టం చేశారు రాజ్ నాథ్ సింగ్. మార్చి 9న భారత నిరాయుధ సూపర్‌సోనిక్ క్షిపణిని (మిగతా 2లో..)

## 5 రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు రాజీనామా చేయండి: సోనియా



న్యూఢిల్లీ: ఇటీవల ఎన్నికలు జరిగి పార్టీ ఓటమి పాలైన 5 రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులను రాజీనామా చేయాలని ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కోరారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, గోవా, మణిపూర్ రాష్ట్రాల పీసీసీ అధ్యక్షులు రాజీనామా చేయాల్సిందేనన్నారు. సంస్థాగతంగా మార్పులు చేసి పార్టీని పటిష్టం చేయాలని సోనియా యోచిస్తున్నారు. ఇందులో భాగంగానే సోనియా రాజీనామాలు కోరారని పార్టీ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సుర్జేవాలా తెలిపారు. మరోవైపు పంజాబ్ పీసీసీ అధ్యక్షుడు సిద్ధు ఇప్పటికే రాజీనామా చేశారు. కాంగ్రెస్‌లో మార్పుల కోసం ముఖ్యంగా కేంద్ర, రాష్ట్రాల్లో నాయకత్వ మార్పు కోసం కొందరు సీనియర్లు పట్టుబడుతున్న తరుణంలో సోనియా నిర్ణయానికి ప్రాధాన్యత ఏర్పడింది.

ప్రజా సమస్యలను మీడియా ద్వారా
ఎత్తిచూపుతూ మీడియా అధిపతిగా
ఎదగాలనుకుంటున్నారా?
అయితే రండి.
రెండు తెలుగు రాష్ట్రాల లోని 294
నియోజకవర్గాల్లో 294 మంది నాయకులు గాని
గ్రూపులుగా గాని ఆయా నియోజకవర్గాల్లో
మీడియా అధిపతులుగా చేస్తున్న ఏకైక ఛానల్
మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్)
రండి... కదలి రండి... చేయి చేయి కలుపుదాం
అంబేద్కర్ కలలు కన్న రాజ్యాధికారాన్ని
(Master Key) సాధిద్దాం
వివరాలకు సంప్రదించండి
AP : 88869 11944
TS : 76600 27678, 88860 90484

# అంతరించిపోతున్న అమెజాన్ అడవులు



హిరణ్యాక్షుడనే రాక్షసుడు భూమిని నానా హింసపెట్టి, చాపగా చుట్టేసి సముద్రంలో విసిరిపారేశాడని విన్నాం. ఆ ఒక్క రాక్షసుడితోనే భూమాత అన్నేసి బాధలు పడింది. మరి ఇప్పుడో లక్షల కొద్ది హిరణ్యాక్షులు.. భూమిని సర్వనాశనం చేస్తున్నారు. మనం ఇలాగే రాక్షసంగా ప్రవర్తిస్తే సముద్రాలు పొంగుతాయి. వరదలు ముంచెత్తుతాయి. ఆక్సిజన్ అందక సమస్త జీవరాశులు అల్లాడిపోతాయి. కరువు కాటకాలు మానవాళిని పట్టిపీడిస్తాయి. ఇదేమీ భవిష్యవాణి కాదు.. కళ్ల ముందు కనిపిస్తున్న వాస్తవం. ప్రళయ సంకేతం..ఆమెజాన్ రెయిన్ ఫారెస్ట్ విస్తీర్ణం క్రమంగా తగ్గిపోతున్నది . మన తప్పిదాల కారణంగా అమెజాన్ అడవులు పునరుద్ధరణకు నోచుకోవడం లేదు. ఇలాగే జరిగితే అడవుల స్థాయి బాగా తగ్గిపోయి గడ్డిమైదానాలుగా మారే ప్రమాదం ఉందని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. అయినా మనం వినం.. కూర్చున్న కొమ్మనే నరుక్కుంటాం. మనల్ని కంటికి రెప్పలా కాపాడుతున్న ప్రకృతి దేవతతో పరిహాసమాడతాం. అమెజాన్ అడవుల విస్తీర్ణం తగ్గిపోతే ఇంకేమైనా ఉందా? అదే జరిగితే కేవలం అమెజాన్ విస్తరించిన ప్రాంతమే కాదు.. ఈ ప్రభావం ప్రపంచంపై పడుతుంది. తొమ్మిది దేశాలలో దాదాపు 50 లక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న అమెజాన్ వర్షారణ్యానికి ఇప్పుడు గడ్డు రోజులు వచ్చాయి. అమెజాన్ పరీవాహక ప్రాంతంలో 75 శాతాన్ని ఈ అడవులు ఆక్రమించాయి. మనిషి తెలివి మీరిన తర్వాత అడవులపై పడ్డాడు.. వాటిని నాశనం చేసే పనిలో పడ్డాడు. ఇప్పటికే కలప, బయో ఇంధనం, పోడు వ్యవసాయం అంటూ చాలా అడవులను ధ్వంసం చేశాడు. అమెజాన్‌ను కూడా 20 శాతాన్ని మింగేశాడు. నిరుడు బ్రెజిల్–బొలీవియా సరిహద్దుల్లోని అమెజాన్ అటవీ ప్రాంతంలో ఓ రహస్య రన్‌వేను అధికారులు కనిపెట్టారు. అంటే అమెజాన్ అడవులు ఏ స్థాయిలో నాశనానికి గురవుతున్నాయో అర్థమవుతోంది. చెట్లను ఇష్టానుసారంగా నరికివేస్తున్నారు ప్రజలు. అధికార లెక్కల ప్రకారం ఏడాదికేడాది ఈ సంఖ్య పెరుగుతూ వెళుతోంది. వానలు సరిగ్గా కురవకపోవడం, కార్చిచ్చులు వంటి ప్రకృతి విపత్తులు కారణంగా భారీ విస్తీర్ణంలో అమెజాన్ అడవి నాశనమయ్యింది. వన్యప్రాణులు చనిపోయాయి. నిజానికి ఈ అడవుల్లో నివసిస్తున్న ఆదిమ జాతుల ప్రజలు అమెజాన్‌ను కన్నతల్లికంటే ఎక్కువగా చూసుకుంటారు. అడవిని రక్షించుకోవడం కోసం ప్రాణాలను సైతం పణంగా పెడతారు. సుమారు మూడున్నర వేల మంది ఆదిమ జాతులు అమెజాన్‌లో నివసిస్తున్నాయి. వారంతా అడవి అమ్మగా భావిస్తారు. అడవే తమ బాగోగులు చూసుకుంటుందని, తమకు (మిగతా 2లో..)

## అసెంబ్లీలో కొత్త రూల్..

(మొదటి పేజీ తరువాయి)

ఆకుపచ్చ, ఎరుపు లైన్‌ను ఏర్పాటు చేశారు. ఎవరైనా సభ్యులు ఎరుపు లైన్‌ను దాటితే ఆటోమేటిక్‌గా సస్పెండ్ అయ్యేలా రూలింగ్ తీసుకొచ్చారు స్పీకర్. అంతేకాదు.. సస్పెండ్ అయిన సభ్యుడిని పంపడానికి ఇకపై సభ అనుమతి అవసరం లేకుండా ఈ రూలింగ్‌కు స్పీకర్ తమ్మినేని ఆమోదముద్ర వేశారు. కాగా.. ఈ మధ్య అసెంబ్లీలో జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకుని స్పీకర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జంగారెడ్డిగూడెం ఘటనకు సంబంధించి అసెంబ్లీలో టీడీపీ సభ్యులు ఆందోళన చేపట్టిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే నమ్మేలా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

గోబెల్స్ డెమోక్రసీ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఒకే అబద్దాన్ని నిజం చేయడానికి విషప్రచారం జరుగుతోందని ఆరోపించారు. జరగని ఘటనను జరిగిందని చూపిస్తున్నారని సభలో మండిపడ్డారు. చంద్రబాబు మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీలో టీడీపీ సభ్యులు హుందాగా ప్రవర్తించాలని సీఎం జగన్ హితవు పలికారు. 55వేల జనాభా ఉన్న చోట ఎవరైనా సారా కాస్తారా, నిఘా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో సారా తయారు చేయడం సాధ్యమా అని ప్రశ్నించారు.కాగా, ఆరో రోజు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో టీడీపీ సభ్యులు నిరసన చేపట్టారు. సభా కార్యకలాపాలను అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ నుంచి టీడీపీ సభ్యులను సస్పెన్షన్ చేశారు స్పీకర్. పదేపదే సభను అడ్డుకోవడంతో స్పీకర్ తమ్మినేని సీతారాం ఈ నిర్ణయం తీసుకున్నారు.

## శుభవార్త చెప్పిన కేంద్రప్రభుత్వం....



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి): 12 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలకు కూడా కోవిడ్ 19 వ్యాక్సినేషన్ దేశవ్యాప్తంగా ఈనెల16 నుండి మొదలుపెడుతున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ వెల్లడించారని బిజెపి స్వచ్ఛభారత్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ పాలూరి సత్యానందం తెలిపారు.దేశవ్యాప్తంగా 7.11కోట్లమంది పిల్లలున్నట్లు అంచనా అయితే హైద్రాబాదులోని బయోలాజికల్ ఈ లిమిటెడ్ సంస్థ 5 కోట్ల కోర్బివాక్స్ డోసులను ఇప్పటికే ప్రబుత్వానికి సంస్థ అందించిందని ,దేశవ్యాప్తంగా1,80,19,45,779 కోట్ల వ్యాక్సినేషన్ ప్రజలందరికీ ఉచితంగా అందించామని వ్యాక్సినేషన్ పూర్తిస్ధాయిలో అందరూ తీసుకోవడంతో కరోనా మూడవ వే వచ్చినా టీకా తీసుకొనడంవల్లనే దాని ప్రభావం చూపలేకపోయిందని అలా వచ్చి ఇలా వెళ్లిపోయిందని కరోనా మహమ్మారి లేకపోయినా ప్రతిఒక్కరూ మాస్క్ ధరించి భౌతిక దూరం పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాలూరి ప్రజలను కోరారు.

## స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర వక్రీకరణ తగదు



ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి :ప్రముఖ చలన దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ ఆర్ ఆర్ చిత్రంలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు, కొమరం భీంల వాస్తవ చరిత్రలను, పాత్రలను వక్రీకరించడం సరైనది కాదని ఈ చిత్రంలోని అల్లూరి సీతారామరాజు, కొమరం భీంల పాత్రలను తొలగించి ఆర్ ఆర్ ఆర్ చిత్రాన్ని విడుదల చేసుకోవాలని లేకుంటే న్యాయ వ్యవస్థను ఆశ్రయించక తప్పదని అల్లూరి సీతారామరాజు మేనల్లుడు మాజీ సైనికులు, ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత గొట్టిముక్కల వెంకట సత్యనారాయణ రాజు తెలిపారు. ప్రకాశంజిల్లా ఒంగోలులోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన గొట్టిముక్కల వెంకట సత్యనారాయణ రాజు మీడియాతో మాట్లాడారు. ఈ రాజమౌళి గతంలో ఈగ, మగధీర, బాహుబలి రెండు భాగాలు తీసి దేశ విదేశాల్లో మన్ననలు పొందారని అటువంటి రాజమౌళి ఆర్ ఆర్ ఆర్ అనే పేరుతో కొత్త పంథాలో తను ఊహాచిత్రంగా తీసి విడుదల చేయాలని చూడటం దారుణమని సత్యనారాయణ రాజు అన్నారు. నాటి భారత స్వాతంత్ర్య పోరాట యోధులైన గాంధీ, నెహ్రు, సుభాష్ చంద్రబోస్, బీఆర్ అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, బాబూ రాజేంద్రప్రసాద్ వంటి మహనీయులు, త్యాగ పురుషులు వలన వచ్చిన ఈ స్వాతంత్రాన్ని కొనియాడాలే తప్ప జీవిత చిత్రాలను, వారి పోరాటాలను, త్యాగాలను వక్రీకరించి చిత్రాలు తీసినా చిత్రాలను తీస్తే దాన్ని దేశ ద్రోహం, నేరంగా పరిగణించాల్సి వస్తుందని, దానివల్ల దేశ ప్రతిష్టను స్వాతంత్ర్య పోరాటాలను కించపరిచినట్లు అవుతుందని అలాగే దేశ విదేశాల్లోని ప్రజలకు తప్పుడు సంకేతాన్ని ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. ఈ అల్లూరి సీతారామరాజు ఏనాడు బ్రిటీషు ప్రభుత్వంలో ఉద్యోగం చేయలేదని అలాగే అల్లూరి సీతారామరాజు, కొమరం భీం కలిసి కూడా బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేయలేదని అల్లూరి మేనల్లుడు సత్యనారాయణ రాజు తెలిపారు.

## ఇటీవల కాలంలో చనిపోయిన వారి కుటుంబాలకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



పెనుగంచిప్రోలుమార్చి15ప్రజాపాలనప్రతినిధి పెను గంచిప్రోలు మండలం శివాపురం గ్రామంలో టి.డి.పి జాతీయు కోశాధికారి %డ% మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య)పర్యటించి ఈ మధ్యకాలంలో అ నారోగ్యంతో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన ఏ లూరి రమేష్(కోవిడ్), కిషోర్ (కోవిడ్), పారా రోజ్ మే రీ (కోవిడ్) మరియు అదే విధంగా ఈ మధ్య కాలంలో అనారోగ్యంతో చనిపోయిన పారా ఫ్రాన్సిస్ (కోవిడ్ డె త్), నేలపాటి కోటమ్మ (కోవిడ్ డెత్), ధారావత్ సీతా రాములు (కోవిడ్ డెత్), ఏలూరి రామకుసింద్ర(క్యా న్సర్ డెత్) అయినటువంటి వారి కుటుంబాలను ప రామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, చెరుకూరి జనార్దన్ రావు, చెరుకూరి శ్రీనివాసరావు, ఏలూ రి మనోహర్ బాబు, తేళ్ళ శ్రీనివాసరావు, బొద్దుకోలు శంకర్ రావు, చెరుకూరి బ్రహ్మయ్య, ధరావతు క్రాంతి, తదితరులు పాల్గొన్నారు

# అంతరించిపోతున్న అమెజాన్ అడవులు

(మొదటి పేజీ తరువాయి)

కావాల్సినవన్నీ ఇస్తుందని గొప్పగా చెబుతుంటారు. నిజమే, అమెజాన్ అడవులపై ఆధారపడి సుమారు మూడు కోట్ల మంది ప్రజలు జీవిస్తున్నారు. ఒకవేళ ఆ అడవికి ఏమైనా అయితే, వీరి పరిస్థితి ఏమిటి? ప్రపంచంలోని జీవ జాతుల్లో పదింట ఒకవంతు ఇక్కడే కనిపిస్తుంది. అసలు ప్రపంచంలోనే అత్యధిక వృక్ష, జీవ ప్రజాతులకు అమెజానే ఆవాసం. 16 వేల రకాల వృక్ష జాతులు ఇక్కడ ఉన్నాయి. సుమారు 39 వేల కోట్ల వృక్షాలున్న ఈ అడవిలో పాతిక లక్షల రకాల కీటకాలు, 2, 200 రకాల చేపలు, 13 వందల రకాల పక్షులు, 427 రకాల క్షీరదాలు, 378 రకాల సరీసృపాలు నివసిస్తున్నాయి. వీటిల్లో చాలా మట్టుకు మనం చూసి ఉండం. అమెజాన్‌లోని 15 లక్షల మొక్కలు ఆయుర్వేదం, ఫార్మా కంపెనీలకు ఉపయోగపడుతున్నాయట. అమెజాన్ అడవి విస్తీర్ణంలో 60 శాతం బ్రెజిల్‌లోనే ఉంది. మనం పీల్చుకునే మొత్తం ఆక్సిజన్‌లో 21 శాతం ఇక్కడ్నుంచే వస్తున్నదే. అలాగే మనం విడుదల చేసే కార్బన్ డైఆక్సైడ్‌లో పాతిక శాతం ఈ అడవి తీసుకుంటుంది. ఇక్కడ కురిసిన వర్షం నీరు చెట్లపై పడి భూమికి చేరాలంటే కనీసం అయిదు నిమిషాలు పడుతుందట! అంటే అడవి అంత దట్టంగా ఉంటుందన్నమాట! అమెజాన్ బేసిన్‌లోని రెయిన్ ఫారెస్ట్ ప్రపంచ రెయిన్‌ఫారెస్ట్‌లలో సగానికిపైగా ఉంటుంది. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు కార్బన్‌డై ఆక్సైడ్ స్థాయి నియంత్రణలో అమెజాన్‌దే కీలకపాత్ర. ఈ అడవి విస్తీర్ణం తగ్గిపోతే పర్యావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ స్థాయి పెరుగుతుంది. చాలా వేగంగా అంతర్ధానం అవుతున్న అమెజాన్ భవిష్యత్తుపై భయాన్ని కలిగిస్తోంది. మనం చేసే తప్పిదాలకు తోడు పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలు అమెరికా అడవులను బాగా దెబ్బతీస్తున్నాయి. ఇప్పట్నుంచే కార్బన్ కాలుష్యాన్ని తగ్గించకపోతే 2050 నాటికి ఈ అడవులు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది.అంటార్కిటికాలో కొన్ని సంవత్సరాలుగా మంచు దిమ్మెలు కరిగి నీరవుతున్నాయి. 2002వ సంవత్సరంలో అంటార్కిటికాలో భారీ మంచు దిమ్మె ఒకటి కొద్దిగా పక్కకు జరిగింది. దీని విస్తీర్ణం ఎంతంటే మూడువేల రెండు వందల యాభై చదరపు కిలోమీటర్లు. అంటే మన హైదరాబాద్ నగర వైశాల్యానికి దాదాపు 13 రెట్లన్నమాట. ఈ మంచుదిమ్మె మందం 220 మీటర్లు. ఈ దిమ్మె కొన్నేళ్లుగా పలచబడుతూ పట్టుకోల్పోయి పక్కకు తొలగింది. ఒక్కసారి ప్రధాన మంచు నుంచి విడిపోయాకా తొందరగా కరిగిపోతుంది. అంటార్కిటికాలో చాలా సంవత్సరాలుగా కనీసం పన్నెండువేల ఐదువందల చదరపు కిలోమీటర్ల మంచు దిమ్మెలు కరిగి నీరయ్యాయని ఓ అంచనా. ఇలా మంచుదిమ్మెలు కరిగిన నీటిశాతం పెరిగితే చిన్నచిన్న దీవులన్నీ మునిగిపోతాయి. సముద్రతీర ప్రాంతాలలో ఉన్న వారికి ఇది ప్రమాదమే. ఇదే కాకుండా వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ స్థాయిలు పెరుగుతున్నాయి. దక్షిణాసియాలో రుతుపవనాలు గతులు తప్పాయి. మొత్తంగా ఇప్పుడు ప్రపంచం ప్రమాదం అంచుల్లో ఉంది.. ఇప్పుడు అమెజాన్ అడువులు కూడా క్షిణిస్తే ప్రమాదకర పర్యావరణ మార్పులు సంభవిస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అమెజాన్ అడవుల క్షీణతలో బ్రెజిల్ అధ్యక్షుడు జైర్ బోల్సనారో పాపం కూడాఉంది. ఈయన అధికారంలోకి వచ్చిన తర్వాత అమెజాన్ తగలబడింది.. ఆ కార్చిచ్చుకు కారణం స్మగ్లర్లే. వారి దురాగతాలను అడ్డుకోవల్సిన బోల్సనారో ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈయన అధికారంలోకి వచ్చిన తర్వాత అడవుల నరికివేత పెరిగింది. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో అమెజాన్ అడవులు వదిలే కార్బన్‌డైఆక్సైడ్ పరిమాణం 20 శాతం మేర పెరిగిందని సైటింస్టులు చెబుతున్నారు. విషపూరితమైన కార్బన్ మోనాక్సైడ్ కూడా విడుదలవుతున్నదట. పుడమితల్లికి ఊపిరితిత్తులుగా పరిగణిస్తున్న అమెజాన్ అడవులు నాశనమైతే ప్రపంచం తల్లడిల్లిపోతుంది. అది మన మనుగడకే ముప్పు తెస్తుంది.

## దూసుకెళ్లటం దురదృష్టకరం: రాజ్‌నాధ్

(మొదటి పేజీ తరువాయి)

అనుకోకుండా ప్రయోగించిన ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని, అది పాక్‌లో దిగిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం పార్లమెంట్‌లో తెలిపారు. భారతదేశం క్షిపణి వ్యవస్థలు నమ్మదగిన.. సురక్షితమైనవన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతోందని సింగ్ సభకు హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి మంగళవారం ఉదయం రాజ్యసభలో ఒక ప్రకటన చేస్తూ, సాధారణ నిర్వహణ మరియు తనిఖీ సమయంలో, అనుకోకుండా రాత్రి 7 గంటలకు క్షిపణి విడుదలైంది. ఆ తర్వాత క్షిపణి పాకిస్థాన్ భూభాగంలోకి వచ్చిందని తెలిసింది. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తున్నప్పటికీ, ప్రమాదం కారణంగా ఎవరూ గాయపడలేదన్నారు.ప్రభుత్వం ఈ సంఘటనను తీవ్రంగా పరిగణించింది. అధికారిక ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. ఈ సంఘటన నేపథ్యంలో కార్యకలాపాలు, నిర్వహణ, తనిఖీల కోసం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ సమీక్ష నిర్వహించాలని నిర్ణయించింది. భారత ఆయుధ వ్యవస్థల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తామన్నారు. ఏదైనా లోటుపాట్లు కనిపిస్తే వెంటనే సరిదిద్దుతామని చెప్పారు. భద్రతా విధానాలు,ప్రోటోకాల్‌లు అత్యధిక క్రమాన్ని కలిగి ఉంటాయి. ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతుంది. సాయుధ దళాలు సుశిక్షితమైనవి, క్రమశిక్షణ కలిగి ఉంటాయి.అటువంటి వ్యవస్థలను నిర్వహించడంలో మంచి అనుభవం ఉందని రాజ్‌నాథ్ సింగ్ రాజ్యసభలో స్పష్టం చేశారు.ఈ సంఘటనను మార్చి 10న పాక్ సైన్యం ప్రజల దృష్టికి తీసుకువచ్చింది. క్రితం రోజు సాయంత్రం పాకిస్థాన్ భూభాగంలో భారత క్షిపణి 124 కిలోమీటర్ల దూరంలో ల్యాండ్ అయిందని విలేకరుల సమావేశంలో ప్రస్తావించారు. క్షిపణి సిర్సా నుండి ప్రయోగించడంతో నైరుతి దిశగా భారతదేశం మహాజన్ ఫైరింగ్ ఫీల్డ్ వైపు కదులుతున్నప్పుడు అది అకస్మాత్తుగా వాయువ్యంగా మారి పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించి ఖనేవాల్ జిల్లాలోని మియాన్ చన్ను మియాన్ చన్ను సమీపంలో దిగిందని పేర్కొంది. ఈ క్షిపణి సూపర్ సోనిక్ అని, ఇది ధ్వని కంటే 2.5 రెట్లు నుండి 3 రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తుంది. 40,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తోందని, ప్రయాణీకుల విమానాలకు ప్రమాదకరంగా ఉందని పాకిస్తాన్ మిలిటరీ తెలిపింది. క్షిపణి వల్ల ఎవరూ గాయపడలేదు, కానీ అది ల్యాండ్ అయిన గోడను పాడు చేసిందని పాక్ తెలిపింది. పాకిస్థాన్ మార్చి 11న భారత రాయబారిని పిలిపించి, ఈ ఘటనపై ఇరు దేశాలు సంయుక్తంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. మార్చి 11న జరిగిన సంఘటనను మొదటిసారిగా అంగీకరిస్తూ, రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో సాధారణ నిర్వహణ సమయంలో, సాంకేతిక లోపం ప్రమాదవశాత్తు క్షిపణిని కాల్చడానికి దారితీసిందని పేర్కొంది. రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం చెప్పినట్లుగా, ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించినట్లు ప్రకటించారు.

## సిట్టింగ్ ఎమ్మెల్యేల సీట్లు గల్లంతేనా?

(మొదటి పేజీ తరువాయి)

అనే ఆందోళన ప్రతి ఒక్కరినీ వెంటాడుతోంది. అందుకే, సీఎంవోనుంచి సమాచారం తెలుసుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు ఆ ఎమ్మెల్యేలు. ఈసారి సీటు ఊస్టయ్యే ఎమ్మెల్యేల్లో మొదటిసారి గెలిచిన 30మంది, సీనియర్ ఎమ్మెల్యేలు 12మంది, మహిళా ఎమ్మెల్యేలు 8మంది ఉన్నారట. పనితీరు సరిగాలేకపోవడం వల్ల ఈసారి వాళ్లు పోటీ చేసినా గెలిచే అవకాశం లేదని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ ఇవ్వడంతో క్యాండేట్‌ను మార్చాలని జగన్ నిర్ణయించినట్టు తెలుస్తోంది. కొత్తవారికి అవకాశమిస్తే వారు మరింత ఉత్సాహంగా పని చేయడంతో పాటు ఆ సీటు చేజారకుండా ఉంటుందని సీఎం భావిస్తున్నారట.పార్టీలో ఉంటూనే.. ఈసారి అటూ ఇటూ అయితే, వేరే పార్టీలోకి జంప్ అవ్వాలని చూస్తున్నవారినీ ఒక కంట కనిపెడుతున్నారట జగన్. పార్టీ పట్ల కమిట్మెంట్ తో ఉండకుండా అవకాశవాద రాజకీయాలు చేస్తున్నవారిపై సీఎంవో కూడా నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. అయితే వేటుపడే సిట్టింగుల సంఖ్య యాభైతో ఆగుతుందా? జాబితా పెరుగుతుందా అనే టెన్షన్ కూడా నేతల్లో మొదలైంది.

## అధ్వాన్నంగా ఆర్ అండ్ బి రహదారి




ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిది : ప్రకాశంజిల్లా యర్రగొండపాలెం మండలంలోని. అమానుగుడిపాడు నుంచి గంజివారిపల్లి వరకు గల 14 కిమీ ఆర్ అండ్ బి రహదారి అధ్వాన్నంగా తయారైంది. పదేళ్ల కిందట పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో కోటి వ్యయంతో ఆ రహదారిని నిర్మించారు. అయితే మూన్నాళ్ల ముచ్చటగా మారింది. అప్పట్లో ఉన్న అధికారి పర్యవేక్షణ కొరవడంతో రహదారిని అప్పటి కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మించారు. దీంతో ఏడాది గడిచే సరికే తమలపాకు చందం ఆ తారురోడ్డు మందం అన్న చందంగా నిర్మించడంతో తారంతా లేచిపోయింది. రహదారి మొత్తం రాళ్లు లేచిపోయి గుంతలు పడ్డాయి. దీంతో 14 కిమీ ప్రయాణించాలంటేనే సుమారు గంట సమయం పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. ముసలివాళ్లు, గర్భిణీ స్త్రీలు ఈ మార్గం గుండా వెళ్లాలంటే నానా అవస్థలు పడుతున్నారు. అయితే ప్రతియేటా మరమ్మతుల పేరుతో నిధులు విడుదల అవుతున్నప్పటికీ ఈ రహదారి అటవీలోతట్టు ప్రాంతంలో ఉండడంతో మరమ్మతులన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. దీంతో ప్రజల అవస్థలు మాత్రం తీరడం లేదు. గుడిపాడు నుంచి గంజివారిపల్లి వెళ్లే మార్గ మధ్యలో గుర్రపుశాల, చెన్నరాయునిపల్లి, చిన్న కొలుకుల, కొలుకుల, గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల నుంచి నిత్యం వందలాది మంది ప్రజలు పెద్దారవీడు మండలం కుంటకు వచ్చి వెళుంటారు. అయితే రహదారి సక్రమంగా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గతంలో మార్కాపురం డిపో నుంచి కుంట, అమానుగుడిపాడు మీదుగా గుర్రపుశాల, చెన్నరాయునిపల్లి, చిన్న కొలుకుల, కొలుకుల గ్రామాల మీదుగా గంజివారిపల్లి వరకు ఆర్టీసీ బస్సు తిరుగుతుండేది. దీంతో రైతులు ఆ బస్సులో వెళ్లి మార్కాపురం నుంచి పొలాలకు కావాల్సిన పురుగు మందులు, ఎరువులు, ఇళ్లలో కావాల్సిన నిత్యావసర సరుకులు తెచ్చుకునేవాళ్లు. అయితే రహదారి సరిగా లేదనే సాకుతో గత రెండు సంవత్సరాల నుంచి ఆ మార్గం గుండా వెళ్లే ఆర్టీసీ బస్సును నిలిపివేశారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులను కలిసి సమస్యను వివరించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. గత్యంతరం లేక ఆటోల మీదనే ఆధారపడాల్సి వస్తుందని మదన పడుతున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా తీసుకొని ఆటో వాళ్లు అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆర్ అండ్ బి రహదారికి మరమ్మతులు చేయించడంతో పాటు ఆర్టీసి బస్సును ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ప్రత్యేక హెూదా, విభజన హామీలు సాధించాలి



ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి: ప్రత్యేక హెూదా, విభజన హామీల కోసం సాధించుకునేందుకు అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్రంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను కలుపుకుని పోతామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ అన్నారు. ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధన కొరకు ప్రకాశంజిల్లా ఒంగోలులోని కాపు కళ్యాణ మండపంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సదస్సులో రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పవన్ కళ్యాణ్ ప్రత్యేక హెూదా కోసమే ముందుకు వచ్చారని ప్రత్యేక హెూదాని పాచిపోయిన లడ్లు అన్నారని, ఈ రెండున్నర ఏళ్ళలో బీజేపీతో జతకట్టిన నువ్వు ఈ రాష్ట్రానికి ఏమి సాంధించావని రామకృష్ణ అన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సమయంలో మూడు లక్షల కోట్ల రూపాయలను ఏపీలోని రోడ్లు, ప్రాజెక్టులకు ఇచ్చామని తెలిపారని వీటిని చేపట్టేందుకు నితిన్ గద్గరీ తాత వల్ల కూడా చేరకాదని రామకృష్ణ అన్నారు. ఈ మూడు లక్షల కోట్ల రూపాయలతో ఏపీలోని రోడ్లను వేస్తామని అని అనడం ఏపీ ప్రజలను మభ్యపెట్టడమేనని అన్నారు. 25 మంది ఎంపీలను గెలిపించండి ప్రత్యేక హెూదా సాధిస్తానన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు ఆ ప్రత్యేక హెూదా గురించి అసలు మాట్లాడడం లేదని అన్నారు. రాష్ట్ర సంపద మొత్తం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదానీకి దోచిపెడుతున్నారని రామకృష్ణ తెలిపారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రత్యేక హెూదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రకాశంజిల్లా బల్లికురవ మండలానికి చెందిన ఏపీకి చెందిన బీజేపీ నేత జీవిఎల్ నరసింహారావు కూడా ప్రత్యేక హెూదా గురించి కేంద్ర ప్రభుత్వంతో చర్చించకపోవడం దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పిన ప్రత్యేక హెూదా ఇవ్వక పోవడం వల్ల రాష్ట్రానికి రావాల్సిన ఎటువంటి హామీలు నెరవేరలేదని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వైఎస్సార్సీపీకి చెందిన 25 మంది పార్లమెంటు సభ్యులతో పాటు 5 మంది రాజ్యసభ సభ్యులతో కలిపి మొత్తం ముప్పై మంది ఉన్నా ప్రత్యేక హెూదా విషయం పార్లమెంటులో గళం ఎత్తకపోవడం దారుణమని అన్నారు.

## పాఠశాల అదనపు గదుల నిర్మాణానికి రూ.14.52 కోట్లు మంజూరు :ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ మార్చ్ 15 ప్రజా పాలన ప్రతినిధి: మండ లంలోని ఐతవరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మనబడి నాడు-నేడు కార్యక్రమంలో భా గంగా రూ.72 లక్షల అంచనా విలువతో నూతనంగా నిర్మిస్తున్న 6 అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు , మాజీ హెూం శాఖ మాత్యులు వసంత నాగేశ్వర రావు శంకుస్థాప న చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన లో ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారి కార్పొరేట్ పాఠశాలల్లో కంటే మిన్నగా రూపుదిద్దుకుంటున్నాయి అని తెలిపారు , ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించడమే కాకుండా , అమ్మ ఒడి పథకం కింద ప్రతి విద్యార్థి తల్లికి ప్రతి ఏటా రూ.15 వేల రూ పాయలు అందించడమే కాకుండా , జగనన్న విద్యా కానుక పథకం లో భాగంగా వారికి అవసరమైన పుస్త కాలు ,దుస్తులు , జగనన్న గోరుముద్ద పథకం లో భా గంగా వారికి నాణ్యమైన ఆరోగ్యవంతమైన పౌష్టికా హారంతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తూ వారి సంక్షేమం- అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ లు ,గ్రామ సర్పం చ్ ,పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ , పాఠశాల ప్రధానో పాధ్యాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోనసీమ స్వచ్ఛమైన ప్రకృతిని కాలుష్యంతో భ్రష్టుపట్టిస్తున్న అక్రమార్కులను అడ్డుకునేది ఎవరు ?





కొత్తపేట ( ప్రజాపాలన ప్రతినిధి ): తూర్పుగోదావరి జిల్లా,కొత్తపేటప్రకృతి అందాలకు, పచ్చదనానికి పెట్టింది పేరు కోనసీమ. సహజ సిద్ధమైన అందాలు, కనువిందు చేసే కొబ్బరి తోటలు, ఆహ్లాదకరమైన వాతావరణం, గోదావరి నీటి పరివాహక ప్రాంతాలు, గలగల పారే పంట కాల్వలు. ఇంతటి ప్రసిద్ధి చెందిన కోనసీమలో ఈ స్వచ్ఛమైన ప్రకృతిని కాలుష్యంతో భ్రష్టుపట్టిస్తున్నారు కొందరు అక్రమార్కులు. దీంతో కోనసీమతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తాగునీటి కాలుష్యానికి మూలకారణమైన రొయ్యల చెరువుల తవ్వకం యథేచ్ఛగా సాగిపోతూనే ఉంది. అనుమతులు లేనిదే చెరువులు తవ్వితే కఠినచర్యలు తీసుకుంటామని రెవెన్యూ, మత్స్యశాఖాధికారులు హెచ్చరిస్తున్నా చెరువుల తవ్వకం ఆగకపోవడం వెనుక కొంతమంది అధికారుల కాసుల కక్కుర్తి, రాజకీయ నాయకుల ఒత్తిడే కారణంగా చెబుతున్నారు. జిల్లాలో గత ఏడాది కాలంగా చెరువుల తవ్వకానికి అనుమతులివ్వడం లేదు. అయితే కొత్తపేట మండలం అవిడి గ్రామంలో పచ్చని పంట చేలను నిబంధనలకు విరుద్ధంగా చెరువులుగా మార్చేస్తున్నారు. ప్రస్తుతం గ్రామంలో సుమారు 5 ఎకరాల పైబడి అక్రమ చెరువు తవ్వకాలు జరుగుతున్నాయి. అసలు చెరువులు తవ్వాలి అంటే అందుకు ప్రభుత్వం తరపున నుంచి పక్కా అనుమతులు ఉండాలి. లేనియెడల చెరువులు తవ్వకాలు జరపకూడదు. ఇక్కడ అవేమి పట్టించుకోకుండా తవ్వకాలు జరుగుతున్నాయి అంటే అధికారుల అలసత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అయితే ఈ అక్రమాలపై ప్రశ్నిస్తే అధికారులే అన్ని అనుమతులు ఉన్నాయి, ఇప్పుడు ఏంటి అని బెదిరింపు ధోరణిలో సమాధానం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. చెరువు తవ్వాలి అంటే ఆ భూమి పంటకు అనుకూలం కాదు అనే నిర్ధారణ చేయించుకుని, తద్వారా ఆ పంట భూమి నుంచి కన్వర్సన్ ఫీజు కట్టి రెవెన్యూ అధికారులు నుంచి ఆమోదం పొందాల్సి ఉంటుంది. అంతేగాకుండా తదుపరి చుట్టుపక్కల రైతుల నుంచి అభిప్రాయాలు ఏవైనా స్వీకరించి, వారి నుంచి అభ్యంతరాలు లేని పక్షంలో, జలకాలుష్య (పొల్యూషన్ )బోర్డు నుంచి ఎన్.ఓ.సి పొంది, జలవనరుల శాఖ నుంచి నీటి లభ్యత కోసం బోర్, కాలువ నీరా అనేది నిరభ్యంతరం సర్టిఫికెట్ పొంది, తదుపరి ఫిషరీస్ శాఖ నుంచి అనుమతి తీసుకుని తవ్వకాలు మొదలుపెట్టాలి. అలాగే అవి కొబ్బరి గానీ, ఫలసాయం ఉండే తోటలు అయ్యి ఉంటె అటవీశాఖ నుంచి కూడా అనుమతులు పొందవలసి ఉంది. కానీ ఇక్కడ ఇవి అన్ని అనుమతులు పొంది ఉన్నారా అంటే మీకెందుకు, అనుమతులు ఉన్నాయి అంటున్నారట తహసీల్దార్. ఇవన్నీ ఒక ఎత్తూ ఐతే నవరత్న హామీల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గొప్ప ఆశయం అయిన పేదలు అందరికి ఇళ్ళ స్థలాలు అనే పథకానికి ఇక్కడ తూట్లు పొడిచే విధంగా చెరువు తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ పథకంలో భాగంగా పి.గన్నవరం మండలం పెదపూడి గ్రామస్తులకు ఇచ్చిన ఇంటి స్థలాల లే అవుట్ కి ప్రక్కనే అవిడి గ్రామంలో అక్రమంగా ఈ చెరువులు తవ్వుతున్నారు. ఇండ్ల స్థలాల సరిహద్దులో కనీసం అవగాహన లేకుండా కాలుష్య కారకాలుగా నిలిచే చేపల చెరువుల తవ్వకాలకు అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. మాముళ్ళ మత్తులో అధికారులు జోగారు అనేది బహిరంగ రహస్యమే అన్నది ప్రజలు చెబుతున్న మాట. ప్రస్తుతానికి నీటి కోరతతో రైతులు కొట్టుమిట్టాడుతుంటే, చెరువులు నింపడానికి నీటి అనుమతులు ఎలా ఇచ్చారని స్థానిక రైతులు ప్రశ్నిస్తున్నారు. అసలు తవ్వుచున్న పంట చేలుకు ల్యాండ్ కన్వర్షన్ చేసారా ? కాలుష్య బోర్డు నుంచి ఎన్.ఓ.సి పొందారా ? సంబంధిత శాఖల అన్ని అనుమతులు ఉన్నాయా అన్న అనుమానాలను నివృత్తి చేయవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉంది. ఇందులో ఏ ఒక్క అనుమతి లేక పోయినా అక్రమంగా తవ్వుతున్న చెరువులను ధ్వంసం చేసే అధికారం కూడా రెవిన్యూ అధికారులకు ఉంది . ఇక్కడ తహసీల్దార్ కూడా ప్రజలు, మీడియా అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకుండా, మీకెందుకు అని ఎదురు ప్రశ్నించడంతో అవాకవ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. వీటన్నిటిపై త్వరలోనే ఒక సామజిక కార్యకర్త సమాచారాన్ని సేకరించి రాష్ట్ర కాలుష్య బోర్డుకు ఫిర్యాదు చేయడమే కాదు, అవసరం ఐతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని, అందుకు మీడియా సహకారం కావాలని కోరారు. అందుకు మేము సైతం అంటూ కొంతమంది ప్రజలు కూడా హామీ ఇవ్వడం విశేషం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**జిల్లాలో రొయ్యల సాగుకు అనుమతులు తక్కువే :**

జిల్లాలో తీరప్రాంతంలో తప్ప మరెక్కడా రొయ్యల సాగుకు అనుమతులు లేవు. వరిసాగుతో రైతులకు తీవ్ర నష్టాలు, కష్టాలు తప్పకపోవడంతో నెమ్మదిగా రొయ్యల సాగు చేపట్టారు. ముందుగా తీర ప్రాంతాల మండలాల్లో ప్రారంభమైన రొయ్యల సాగు క్రమేణా జిల్లా అంతటా చేపలు, రొయ్యల సాగు విస్తరించింది. నియోజకవర్గంలో సుమారు వెయ్యి ఎకరాలకు పైగా రొయ్యల సాగు చేస్తున్నట్లు అనధికారిక అంచనా. రొయ్యలు, చేపల చెరువుల్లోని కలుషిత నీరు డ్రయిన్లలోకి వెళ్లే అవకాశం లేకున్నా.. యథేచ్ఛగా చెరువులు తవ్వి ఆక్వా సాగు చేపట్టి నీటిని పంట కాలువల్లోకి వదలడం వల్ల తాగునీరు కలుషితమవుతోంది. అంతేగాకుండా రొయ్యల సాగుకు బోర్ల సాయంతో ఉప్పునీటిని ఉపయోగించడం వల్ల భూగర్భజలాలు ఉప్పుగా మారి డెల్టా ప్రాంతంలో తాగునీటి కష్టాలు ఏర్పడుతున్నాయి. గతంలో అనేక గ్రామాల్లో తాగునీటి అవసరాలకు బోరు నీటిని ఉపయోగించుకోగా నేడు అలాంటి అవకాశం లేకుండా పోయింది. రొయ్యల సాగుకు తోడు వాటిని స్టోరేజ్ చేయడానికి ఎక్కడికక్కడ స్టోరేజీలు ఏర్పాటుచేయడం, రొయ్యలను కెమికల్స్‌తో శుభ్రం చేసిన నీటిని కాలువల్లోని వదలడం వల్ల నీటి కాలుష్యంతోపాటు వాతావరణ కాలుష్యం కూడా ఏర్పడుతోంది. చేపల సాగంటూ చెరువులు తవ్వి రొయ్యలు సాగు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ముడుపుల మత్తులో అధికారులు చర్యల తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. రొయ్యల సాగు వల్ల డెల్టా ప్రాంతం ఉప్పునీటి కయ్యగా మారిపోయే ప్రమాదం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రొయ్యల సాగు కారణంగా పక్కనున్న సారవంతమైన భూములు కూడా వరిసాగుకు పనిచేయడం లేదంటూ అనేకమంది రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో చేపల చెరువుల పేరుతో రొయ్యలు సాగుచేస్తున్న రైతులపై కూడా చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేని ప్రాంతంలో రొయ్యల సాగును నిలుపుదల చేయాలని వరి పండించే రైతులు కోరుతున్నారు.

**ఇళ్ళ స్థలాల్లో ఇళ్ళు కట్టేదెప్పుడు..?**

ఉగాది లోపే ప్రభుత్వం పంపిణీ చేసిన ఇళ్ళ స్థలాల్లో ఇళ్ళు కట్టించి అవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు ఇస్తుంటే.. ఈ చెరువుల పక్కన ఉన్న లే అవుట్ లో ఒక్క ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాలేదు. ఈ చెరువుల తవ్వకాల వల్లనే లబ్ధిదారులు ఇళ్ళు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇల్లు లేని నిరుపేదలు ఉండకూడదు అనే ఆశయంతో ముందుకు సాగుతుంటే దానికి భిన్నంగా ఆవిడి గ్రామంలో ఇళ్ళ స్థలాల ప్రక్కనే భారీ ఎత్తున చెరువులు తవ్వుతూ ఆ పథకానికి తూట్లు పొడవడం ఏమిటని అంతా ప్రశ్నిస్తున్నారు. ఈ చెరువుల తవ్వకాలకు అసలు అనుమతులు ఉన్నాయా.. అంటే అధికారులు ఏం అనుమతులు ఇచ్చారు.. అన్ని అనుమతులు ఉన్నాయా అనేది స్పష్టం చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేనిపక్షంలో వెంటనే ఈ అక్రమ చెరువుల తవ్వకాలకు అడ్డుకట్ట వేసి, పేదలకు వెంటనే ఇళ్ళు కట్టించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

# టీడీపీ శిలా ఫలకాలు ధ్వంసం



ప్రకాశంజిల్లా ప్రజాపాలన ప్రతినిధి :జిల్లాలోని గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో నాటి గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, సిమెంట్ రోడ్లను వేయటం, త్రాగునీటి సమస్యలను పరిష్కరించడం కోసం త్రాగునీటి బోర్లను, మరియు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేయటం జరిగింది.

అందులో భాగంగానే నాడు ప్రతి గ్రామంలో ప్రతి వీధిలో శిలాఫలకాలను ఏర్పాటు చేయటం జరిగింది. అయితే 2019 ఎన్నికల అనంతరం నియోజకవర్గంలో కొందరు దుండగులు తెలుగుదేశం హయాంలో మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేసిన అభివృద్ధి చిహ్నాలను రూపుమాపాలని పనిగా పెట్టుకుని గత రెండు సంవత్సరాల కాలంగా నియోజకవర్గంలోని టీడీపి శిలాఫలకాలను నేల మట్టం చేస్తూ ఉన్నారు. ఈ మధ్యకాలంలో గిద్దలూరు పట్టణంలోని బీసీ భవన నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని, తిమ్మాపురం, కాల్వపల్లె, పట్టణంలోని కుమ్మరాంకట్ట సెంటర్ అదే విధంగా నేడు పట్టణంలోని జ్యోతిరావు ఫూలే పార్క్ శిలాఫలకాన్ని నేల మట్టం చేశారు. ఈ విధంగా టీడీపి హయాంలో జరిగిన అభివృద్ధిని రూపుమాపాలని కొందరు దుండగులు శిలాఫలకాలపై దాడులు చేయటం చేతగాని చర్య అని, ఏ ప్రభుత్వమైనా కొత్తగా అభివృద్ధి చూపాలే కానీ, చేసిన అభివృద్ధిని రూపు మాపాలనుకోవటం ఆకాశం పై ఉమ్ము వేయటం లాంటిదేనని తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో శిలాఫలకాలపై దాడులు చేస్తున్న దుండగులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

## పంచాయతీరాజ్ నిధులతో నిర్మాణం పూర్తయిన రోడ్డును పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు





జగ్గయ్యపేట మార్చ్ 15 ప్రజాపాలన ప్రతినిధి:ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జయంతిపురం నుండి నవాబు పేట వరకు అతిచేరువగా పంచాయతీరాజ్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టింది. ఆ నిర్మాణ పనులను,డాక్టర్ వై యస్ రాజశేఖర్రెడ్డి అతిథిగృహం ను, పరిశీలిం చేం దుకు రాష్ట్ర స్థాయి అధికారులు ఈ నసి సుబ్బారెడ్డి , కాంట్రాక్టర్ ఏ అఖిల్, సాయి ఇ.ఇ. పి.ఇ.రామ నా రా వు, డి. ఈ. బి. రవి, ఏ ఈ. జే. రవికుమార్,ఆదివారం వేదాద్రి గ్రామానికి విచ్చేసినారు.వారిని సాదరంగా స్వాగతం పలికి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ఆధ్యా త్మిక కేంద్రమైన శ్రీ వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం నకు తోడ్కొని వెళ్లి స్వామి వారి దర్శన భాగ్యం కల్పించారు. స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి చల్లా దుర్గా వైకుంఠ రావు, గ్రామ స ర్పంచి గుడారు . పేరయ్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రా మ అధ్యక్షులు ఆనంగీ. శ్రీనివాసరావు , షేక్ నాగుల్ మీరాలు వారికి స్వాగతం పలికారు.

# ముస్లింలను మోసం చేసిన జగన్ రెడ్డి: టిడిపి నేతల ఆరోపణ




సత్తెనపల్లి, ప్రజాపాలన : గతంలో ముస్లింలకు చంద్రబాబు నాయుడు గారు చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలకంటే ఎక్కువ చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి మాట తప్పి మోసం చేస్తున్నారు అని టిడిపి నాయకులు తీవ్రంగా విమర్శించారు, ముస్లింలు ఆడపిల్లకు పెళ్ళిళ్ళు చేసుకునేందుకు ఇంటి పెద్ద కొడుకుగా నేనున్నాను అని చెప్పి గత తెలుగుదేశం ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 50వేలు దుల్హాన్ పథకం కింద ఇచ్చారని, తాను అధికారం లోకి వస్తే లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిన జగన్ రెడ్డి అధికారంలో కొచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఒకరికన్నా ఇచ్చారా! ఇది జగన్ రెడ్డి చేసిన మోసం కాదా!పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు చంద్రబాబు ప్రభుత్వంలో ఆర్థిక సహాయం చేస్తే జగన్ రెడ్డి ప్రభుత్వం దానిని పూర్తిగా నిర్వీర్యం చేశారుచంద్రబాబు హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా షాదిఖానలు నిర్మిస్తే జగన్ రెడ్డి కనీసం వాటి మరమ్మత్తులకు కూడా డబ్బులు చెల్లించలేని పరిస్థితనీ జగన్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు.ముస్లిం యువకులు ఉన్నత విద్య చదువుకోవాలని చంద్రబాబు విదేశీ విద్యకోసం 15 లక్షలు కేటాయిస్తే రాష్ట్ర వ్యాప్తంగా 350 మంది ఈరోజు విదేశాలలో ఉన్నత విద్య చదువుకుంటున్నారు.ప్రభుత్వం మారిన తర్వాత వారికి ఇవ్వాల్సిన బ్యాలెన్స్ ఎమౌంట్ జగన్ రెడ్డి ప్రభుత్వం కేటాయించకపోవడంతో విద్యార్థుల పరిస్థితి అయోమ యంగా ఉంది ఇది జగన్ రెడ్డి ముస్లిం విద్యార్థులకు చేసిన ద్రోహం కాదా!ఎటువంటి ఆర్థిక వెసులుబాటు లేని ఇమామ్, మౌజన్ లకు ప్రతినెల గౌరవ వేతనం ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు గారిదనీ సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు.ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హజ్ కు సంబంధించిన రాష్ట్రంలో రెండు చోట్ల విజయవాడ,కడప హజ్ హౌస్ లు నిర్మాణం చేపట్టిన ఘనత చంద్రబాబు నాయుడు గారిది అన్నారు. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేసి నిరుద్యోగ ముస్లిం యువతీయువకులకు సున్నా వడ్డితో రుణాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిన జగన్ రెడ్డి.చిరు వ్యాపారులు,మధ్యతరగతి వారు తీసుకొనే మైనార్టీ లోన్లు సైతం మూడు సంవత్సరాల్లో ఏఒక్కరికి ఇవ్వని జగన్ రెడ్డి.ఈద్గా, మసీదు, ఖబరస్తాన్ లకు మరమ్మతులకు డబ్బులు కేటాయించని జగన్ రెడ్డి ప్రభుత్వం .రంజాన్ తోఫా, రోషిని ,దుకాన్ ఔర్ మకాన్ పథకాలను పూర్తిగా ఎత్తి వేసిన జగన్ ప్రభుత్వం. ముస్లింలను ప్రతి విషయం లోనూ నమ్మించి మోసం చేసిన జగన్ రెడ్డి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ నేతల కబంధ హస్తాల నుంచి వారి కబ్జా నుంచి తప్పించి తిరిగి వక్ఫ్ బోర్డుకు కేటాయించెలా జగన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ ముస్లిం నాయకులు ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నరసరావుపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలీ,29వ వార్డు కౌన్సిలర్ షేక్ జానీ భాష,నరసరావుపేట పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్అల్లాబక్షు,నరసరావుపేట పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి షేక్ మాదల ఖాసీం,మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు షేక్ షరీఫ్,రాంబో బుడే,వై మస్తాన్, షేక్ సుభాని,సయ్యద్ సైదా,షేక్ నాగులు,షేక్ మీరా హుస్సేన్,షేక్ బాజీ,షేక్ రసూల్,షేక్ గరిబుల్,షేక్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన

**సంపాదకీయం**

**బుధవారం 16, మార్చి 2022**


## ఈ గొప్పల బడ్జెట్టుకు అప్పులే దిక్కు!

బడ్జెట్ రూపకల్పనలో ఆదాయంతో సంబంధం లేకుండా నేల విడిచి సాము చేశారు ఆర్థికమంత్రి బుగ్గన. వాస్తవ వ్యయాలకు, బడ్జెట్ అంచనాలకు ఏ మాత్రం పొంతన లేదు. వారం వారం హస్తిన చుట్టూ, ఆర్థిక సంస్థల చుట్టూ తిరిగి చెయ్యి చాపే ఆర్థిక మంత్రి ఇంత భారీ బడ్జెట్టు ప్రవేశపెట్టడం ఎవర్ని మోసం చెయ్యడానికి? ఆయన బడ్జెట్టులో చూపినంత ఆదాయం ఎక్కడ నుంచి వస్తుంది? ప్రభుత్వం ఏమన్నా డబ్బులు కాచే తోటలు పెంచుతున్నదా?వంచనతో రాజ్యమేలుతున్నారు ప్రస్తుత పాలకులు. అబద్ధాలతో అధికారానికి బాటలు వేసుకుని, ఇప్పుడు అబద్ధాలతోనే పరిపాలిస్తున్నారు. 2022-23 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్టును ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,56,256కోట్ల రెవెన్యూ వస్తుందని, వ్యయం రూ.2,08,261 కోట్లు ఉంటుందని, రెవెన్యూ లోటు రూ.17,036 కోట్లు, ద్రవ్యలోటు రూ.48,724కోట్లు ఉంటుందని చెప్పారు. మూలధన వ్యయం రూ.47,996కోట్లు ఉంటుందని వివరించారు.కానీ ఆర్థిక మంత్రి ప్రసంగం ఆసాంతం అసత్యమేవ జయతే అన్న రీతిగా సాగింది. అవాస్తవాలు, స్వోత్కర్షలతో జనాన్ని బుగ్గన బురిడీ కొట్టించారు. బడ్జెట్ రూపకల్పనలో ఆదాయంతో సంబంధం లేకుండా నేల విడిచి సాము చేశారు. వాస్తవ వ్యయాలకు, బడ్జెట్ అంచనాలకు ఏ మాత్రం పొంతన లేదు. వారం వారం హస్తిన చుట్టూ, ఆర్థిక సంస్థల చుట్టూ తిరిగి చెయ్యి చాపే ఆర్థిక మంత్రి ఇంత భారీ బడ్జెట్టు ప్రవేశపెట్టడం ఎవర్ని మోసం చెయ్యడానికి? ఆయన బడ్జెట్టులో చూపినంత ఆదాయం ఎక్కడ నుండి వస్తుంది? ప్రభుత్వం ఏమన్నా డబ్బులు కాచే తోటలు పెంచుతుందా? గాలి బుడగ లాంటి బడ్జెట్టుతో ప్రజలను మోసం చేస్తారా?అంచనాలు గొప్పగా చూపించి ఖర్చు చేసే సమమయానికి చిప్ప చూపడం మూడేళ్లుగా జరుగుతున్నదే. 2019-20లో రూ.2,27,974 కోట్లు బడ్జెట్ పెట్టిన ప్రభుత్వం ఆ ఏడాది రూ.1,73,700కోట్లను మాత్రమే ఖర్చు చేసింది. 2020-21 రూ.2,24,789 కోట్లు బడ్జెట్ పెట్టి రూ.1,87,000 కోట్లను మాత్రమే ఖర్చు చేసింది. 2020-21లో రెవెన్యూ ఆదాయం రూ.1,61.958కోట్లు వస్తుందనుకొంటే రూ.1,17.136కోట్లు మాత్రమే వచ్చింది. 2021-22లో రూ.1,77.096 కోట్లు వస్తుందనుకొంటే జనవరి నాటికి వచ్చింది రూ.1,11,000 కోట్లు మాత్రమే. అయినా ఆదాయంతో సంబంధం లేకుండా, 2022-23 ఆర్థిక సంవత్సరానికి కనీవినీ ఎరుగని స్థాయిలో రూ.2,56,256.56 కోట్లతో బడాయి బడ్జెట్టును రూపొందించారు ఆర్థికమంత్రి. 2021-22 ప్రతిపాదనలతో పోల్చితే ఇది దాదాపు రూ.27వేల కోట్లు అధికం.ఇంత భారీ బడ్జెట్టు నష్టాన్ని పూడ్చాలి అంటే మళ్ళీ గ్రాంట్లు, బాండ్ల అమ్మకం, పన్నులు పెంపు, అప్పులే దిక్కు. అంతేతప్ప ఆదాయాన్ని పెంచి ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే చర్యలేమీ లేవు. సవరించిన అంచనాల్లో 2021-22 బడ్జెట్టు 2.08 లక్షల కోట్లకు పడిపోయింది. అయినా సరే గొప్పల కోసం 2022-23 బడ్జెట్టును రూ.2.56 లక్షల కోట్లకు పెట్టారు. 2021-22 బడ్జెట్టు అంచనాల్లో నగదు బదిలీ పథకాలకు రూ.48,083కోట్లు కేటాయించగా సవరించిన అంచనాల ప్రకారం రూ.39,615.98 కోట్లుగా చూపించారు. దాదాపు రూ.8,217 కోట్లకు కోత పెట్టారు. ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు లేకుండా రూ.90 వేల కోట్లను ఖర్చు చేసినట్లు కాగ్ వెల్లడించింది. బడ్జెట్ కేటాయింపులు చూపి కూడా ఖర్చు చెయ్యని మొత్తం రూ.30 వేల కోట్లు దాటాయని కాగ్ తెలిపింది. మోసం వైసీపీ నైజం. వాస్తవంగా వచ్చే ఆదాయాన్ని అంచనాల్లో చూపకుండా కేంద్రం నుంచి వచ్చే నిధులను, ఇతరత్రా నిధులను, అప్పులను చూపెట్టి, భారీగా అంచనా వేసి ఇదంతా మన కోసమేగా అని ప్రజలు లొట్టలేసుకునేట్టు భారీ బడ్జెట్టును ఆవిష్కరించారు. జగనన్న పథకాలు తప్ప అన్ని ప్రధాన రంగాలను గాలికి వదిలేశారు. పథకాల కోసం ఖర్చు చెయ్యాల్సిన నిధులను ఎక్కడ నుంచి తెస్తారో చెప్పలేదు. ప్రధాన రంగాలు వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి, రోడ్ల అభివృద్ధికి అరకొర కేటాయింపులతో సరిపెట్టారు. అమరావతిపై హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా అమరావతి నిర్మాణాన్ని బడ్జెట్టులో పట్టించుకోలేదు.వ్యవసాయానికి రూ.43వేల కోట్లు కేటాయిస్తున్నట్లు గొప్పలు చెప్పారు. ఇక్కడే మాయ ఉంది. ఉపాధి హామీ అనుసంధానికి కేటాయించిన రూ.8,329కోట్లు, వైస్సార్ రైతు భరోసా, పియమ్ కిసాన్ పథకానికి కేటాయించిన రూ.7,020 కోట్లు, ఫసల్ బీమా యోజన, విద్యుత్ సబ్సిడీ వంటి వాటికి కేటాయించిన నిధులను వ్యవసాయ బడ్జెట్టులో చూపించారు. ప్రతి రైతుకు కిసాన్ యోజన కింద కేంద్రం ఇస్తున్న రూ.13,500ను కలుపుకొని గొప్పలు చెప్పారు.85 లక్షల మంది లబ్ధిదారులకు రైతు భరోసా ఇవాల్సి ఉండగా 40లక్షల మందికే ఇస్తున్నారు. కౌలు రైతులకు రైతు భరోసా మొండి చేయి చూపారు. రైతు భరోసా కింద గత మూడేళ్లలో రూ.20వేల కోట్లు ఖర్చు పెట్టామని గొప్పలు చెప్పారు. కానీ వాస్తవంగా ఈ పథకానికి జగన్ ప్రభుత్వం మూడేళ్లలో ఖర్చు చేసింది 11వేల కోట్లు మాత్రమే. కేంద్రం వాటానూ తన ఖాతాలో వేసుకుని చెప్పుకొంటున్నారు. కొత్త బడ్జెట్‌లో రైతు భరోసాకు రూ.3900 మాత్రమే కోట్లు కేటాయించారు. సాగునీటి రంగానికి ఈ బడ్జెట్టులో రూ.11,482 కోట్లు కేటాయించారు. ఇందులో జీతాలకు, రెవెన్యూ వ్యయాలకు, పాత బిల్లులు చెల్లింపులకే 90శాతం ఖర్చవుతుంది. ప్రాజెక్టుల అవసరాలతో పోలిస్తే ఈ నిధులు ఏ మూలకూ చాలవు. ఈ పరిస్థితుల్లో ప్రాజెక్టుల నిర్మాణం ప్రశ్నార్థకమే.ఇప్పటికే దాదాపు ఆరు లక్షల కోట్ల అప్పులు రాష్ట్రం నెత్తిన ఉరుముతున్నాయి. అవి ప్రత్యక్షంగా కనిపించేవి. పరోక్ష అప్పులకు, గ్యారంటీలపై తీసుకొన్న అప్పులకు లెక్కలేదు. ఇప్పుడు 2022-23 బడ్జెట్టుకు కూడా అప్పులే ఆధారం. 2018-19 మే 30న చంద్రబాబు అధికారం నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రం అప్పు రూ.2.57లక్షల కోట్లు. దీన్ని బడ్జెట్ పుస్తకాల సాక్షిగా ఆర్థిక మంత్రి అంగీకరించారు. అలాంటిది మూడేళ్లలో ఈ మొత్తాన్ని రూ.4.39 లక్షల కోట్లకు పెంచింది ప్రస్తుత ప్రభుత్వం. మూడేళ్లలో రూ.1.82 లక్షల కోట్ల అప్పులు చేసింది. తప్పుడు మార్గాల్లో చట్టసభలకు తెలియకుండా తెచ్చిన కార్పొరేషన్ అప్పులు దీనికి అదనం. ప్రభుత్వం చేస్తున్న అప్పులు బయట పడితే మరిన్ని అప్పులు పుట్టవని ఉద్దేశపూర్వంగానే వాటి వివరాలను దాస్తున్నారు. కార్పొరేషన్ ద్వారా చేసిన అప్పులను బడ్జెట్టులో చూపలేదు. అట్లాగే చిన్న కాంట్రాక్టర్ల నుంచి సాగునీటి ప్రాజెక్టులు, రోడ్లు పెద్ద కాంట్రాక్టర్ల వరకు గత మూడేళ్లుగా పెండింగు బిల్లుల విలువ రూ.లక్షకోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. ఈ బిల్లులు చెల్లించేందుకు బడ్జెట్టులో కేటాయింపులు లేవు. 'మా బిల్లులు చెల్లించండి' అంటూ కాంట్రాక్టర్లు హైకోర్టులో కేసులు వేస్తున్నారు. సీఎస్ సహా ఇతర కార్యదర్శులు కోర్టు బోనెక్కి సారీలు చెప్పాల్సిన దుస్థితి. 2022-23 బడ్జెట్లో పెండింగు బిల్లులకు పైసా కూడా కేటాయించలేదు. వీటిని ఎలా చెల్లిస్తారో చెప్పలేదు. మద్య నిషేధం హామీని తుంగలో తొక్కారు. ఈ బడ్జెట్టులో మద్యం ద్వారా రూ.16,500కోట్లు వస్తుందని అంచనా వేశారు. అంటే మందు బాబుల నుంచి మరింత పిండుకొనేందుకు సిద్ధపడినట్లు చెప్పకనే చెప్పారు.

## మారుతున్న ప్రజల మనోభావాలు



కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉంటే దేశ పురోగతికి, సమాన అభివృద్ధికి ఎటువంటి అవరోధాలు ఉండవని గ్రహించినందువల్లే ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని జనం బలపరిచారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వస్తే అవినీతి, అరాచకత్వం, వంశపారంపర్య పాలన, కుల, మతతత్వ శక్తులకు ప్రోత్సాహం లభిస్తుందన్న విషయం ప్రజలకు బాగా తెలుసు. ఆ శక్తులను అందలం ఎక్కించి దేశాన్ని అధోగతి పాలు చేయడం ప్రజలకు ఇష్టం లేదని స్పష్టమయింది.ఐదురాష్ట్రాల ఎన్నికల ఫలితాలు అనేక విషయాలను స్పష్టం చేశాయి. ప్రతిపక్షాలు, కుహనా మేధావులు ఎంత దుష్ప్రచారం చేసినా భారతీయ జనతా పార్టీకి ప్రజా బలం దిన దిన ప్రవర్ధమానం అవుతున్నదనేది వాటిలో ప్రధానమైనది. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జరుగుతున్న మార్పులే ప్రజలను ఆ పార్టీవైపు మొగ్గు చూపేలా చేస్తున్నాయి. ప్రతి ఎన్నికలోనూ బిజెపి ఓటు బ్యాంకు పెరగడం, కొత్త ప్రాంతాలకు విస్తరించడమే ఇందుకు నిదర్శనం. 2017తో పోలిస్తే ఉత్తరప్రదేశ్‌లో బిజెపి ఓటు శాతం 39.67 నుంచి 41.6 శాతానికి పెరిగింది. 37 ఏళ్ల తర్వాత ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్న పార్టీ రెండోసారి అధికారంలోకి రావడం ఇదే మొదటిసారి. ఉత్తరాఖండ్, మణిపూర్, గోవాల్లో కూడా బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకోగలిగింది. బిజెపి పట్ల ప్రజల్లో అభిమానం ఎందుకు రోజురోజుకూ పెరుగుతోంది? జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రాల స్థాయిలోనూ ప్రభుత్వ వ్యతిరేకత అనేది బిజెపి పాలనకు వర్తించదని ప్రజలు ఎందుకు భావిస్తున్నారు?ప్రజలు అలా అనుకోవడానికి కారణం బిజెపి అధికారంలో ఉంటే అభివృద్ధి, సుస్థిరత, శాంతి నెలకొంటాయని భావించడమే. ఈ దేశంలో ప్రతి మనిషి అస్తిత్వానికి ఒక విలువ ఏర్పడుతుందని గ్రహించడమే. ఉదాహరణకు గత ప్రభుత్వాల హయాంలో పేదరికం, నిరుద్యోగం పెచ్చరిల్లాయి. కుల మతాల ఆధారంగా ప్రజలను చీల్చే ప్రయత్నాలు జరిగాయి. మాఫియా, ఉగ్రవాద మూకల అరాచకత్వం ప్రబలింది. మహిళలకు భద్రత లేకపోవడం, భారతీయత అన్న పదానికి అర్థం లేకుండా చేయడం వంటి అనేక పరిణామాలు కొనసాగాయి. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత వీటన్నిటికీ స్థానం లేకుండా పోయింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశంలో రాష్ట్రాలు అభివృద్ధిబాట పట్టడం, ఆయా రాష్ట్రాల్లో బిజెపి ముఖ్యమంత్రులు ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా నిరంతరం పనిచేయడం స్పష్టంగా తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్రాలు అత్యంత సమన్వయంతో పనిచేయడం ప్రజలు గమనించారు.ఒకవైపు కేంద్రం రూ.లక్షల కోట్లతో అభివృద్ధి పథకాలను అమలు చేయడం, యూపీ వెనుకబాటుతనం నుంచి అభివృద్ధి వైపు పయనించడం, అవినీతికి ఆస్కారం లేకపోవడం జరుగుతోందన్న విషయం ఆ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ అర్థమైంది. అంతేకాక ఆదిత్యనాథ్ రాజ్యంలో ప్రతి వ్యక్తీ తనను తాను సురక్షితుడినని భావించారు. ముఖ్యంగా మహిళలు బిజెపికి ఈ ఎన్నికల్లో నీరాజనాలు పట్టడానికి ప్రధాన కారణం యుపీలో నెలకొన్న శాంతిభద్రతల పరిస్థితి, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తమ జీవన పరిస్థితులు మెరుగుపడడమే. అందుకే మెజారిటీ నియోజకవర్గాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించారు.కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉంటే దేశ పురోగతికి, సమాన అభివృద్ధికి ఎటువంటి అవరోధాలు ఉండవని గ్రహించినందువల్ల కూడా జనం బిజెపిని బలపరిచారు. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వస్తే అవినీతి, అరాచకత్వం, వంశపారంపర్య పాలన, కుల, మతతత్వ శక్తులకు ప్రోత్సాహం లభిస్తుందన్న విషయం కూడా ప్రజలకు తెలుసు. ఈ శక్తులను అందలం ఎక్కించి దేశాన్ని అధోగతి పాలు చేయడం ప్రజలకు ఇష్టం లేదని స్పష్టమయింది. ఉత్తర ప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్, మణిపూర్, గోవాల్లో కూడా బిజెపిని కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీల కంటే ఎక్కువగా ఆదరించడం మారుతున్న ప్రజల మనోభావాలకు నిదర్శనం. కాంగ్రెస్ అనే కుళ్లిపోయిన సంస్థను వదుల్చుకోవాలని నిర్ణయించారని పంజాబ్ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి.ప్రధాని మోదీ, బిజెపి పట్ల ప్రతిపక్షాలు, కుహనా మేధావి వర్గాలు ఎంత దుష్ప్రచారం చేశాయని? ఎన్ని అర్థసత్యాలు ప్రచారం చేశాయని? మోదీ హయాంలో మతతత్వం పెరిగిందని, రైతులు తీవ్ర కష్టాల పాలయ్యారని, లక్షలాది మంది ఉపాధి కోల్పోయారని, మహిళలు అత్యాచారాలకు గురయ్యారని, ధరలు నింగికి చేరాయని ఇత్యాది పచ్చి అబద్ధాలతో పబ్బం గడుపుకోవాలని ప్రయత్నించారు. రెండేళ్లకు పైగా కరోనా పరిస్థితులు దేశ ఆర్థిక వ్యవస్థను కుదేలు చేసేందుకు ప్రయత్నించినా, అంతర్జాతీయ పరిణామాలు మనకు వ్యతిరేకంగా మారినా చెక్కుచెదరకుండా, మొక్కవోని సాహసంతో దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత మోదీకి దక్కుతుంది.ఎనిమిదేళ్ల మోదీ పాలనలో అనుసరించిన పేదలకు అనుకూల పథకాలే ఆయన పట్ల జనానికి అభిమానం పెంచాయి. అభివృద్ధి ఫలితాలు సామాన్యుడి వరకు చేరుకోవడం, దళారీ వ్యవస్థ కుప్పకూలిపోవడం మోదీ హయాంలోనే జరిగింది. ఉచిత రేషన్, పక్కా ఇళ్లు, వివిధ పథకాల ద్వారా తమ ఖాతాల్లో నగదు బదిలీ కావడం, స్వేచ్ఛగా, సురక్షితంగా వీధుల్లో తిరిగే వాతావరణం ఏర్పడడం, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఉపాధి కల్పన పెరగడం స్పష్టంగా కనిపించాయి. అన్ని సంక్షేమ పథకాలు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాలని మోదీ ప్రభుత్వం కోరుకుంటోంది. డిజిటల్ ఇండియా ద్వారా పథకాలు విజయవంతమయ్యేలా చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను నిశితంగా గమనిస్తే రైతులు, యువకులు, మహిళలు, మధ్యతరగతితో సహా అన్ని వర్గాలు బిజెపికి అనుకూలంగా ఓటు వేశారన్న విషయం స్పష్టమవుతుంది.ప్రతిపక్షాలు ప్రచారం చేసినట్లు ఆయా వర్గాలు తీవ్ర కడగండ్లకు గురైతే బిజెపి ఓటు బ్యాంకు పెరిగేదే కాదు. ఇన్ని సీట్లు వచ్చేవే కావు. ప్రజాస్వామిక వ్యవస్థలో నిర్మాణాత్మకమైన ప్రతిపక్షాలు ఉండడం ఎంతో ఆరోగ్యకరం. కాని బిజెపి పట్ల, మోదీ పట్ల దుష్ప్రచారం చేయడం ద్వారా అవి తమ విశ్వసనీయత, ఆమోద యోగ్యతను తామే కోల్పోతే ఎవరేం చేయగలరు?దేశంలో ప్రజలు ఏ పార్టీని కోరుకుంటున్నారో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఈ ఎన్నికల్లో బిజెపి దెబ్బతింటుందని, దేశంలో బిజెపికి ప్రత్యామ్నాయంగా ఫ్రంట్‌ను ఏర్పర్చి ప్రధానమంత్రి పదవి దక్కించుకోవాలని కొందరు నేతలు ప్రదర్శించిన అత్యుత్సాహం ఈ ఫలితాలతో నీరు కారింది. ఆధునిక భారతంలో ప్రజలు కులతత్వ, మతతత్వ, వారసత్వ పార్టీలను వదుల్చుకోవాలనుకుంటున్నారని వారు ఇప్పటికైనా గ్రహిస్తే మంచిది.రానున్న రోజులు ఈ దేశ భవిష్యత్‌కు ఎంతో కీలకమైనవి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించి, వాటిని నెరవేర్చే దిశగా దేశాన్ని నడిపించాలని. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా దేశాన్ని స్వయం సమృద్ధం చేయాలని ప్రధాని మోదీ భావిస్తున్నారు. సంకుచిత రాజకీయాలతో కాలాన్ని వృధా చేసి అభివృద్ధి వేగం తగ్గిస్తే దేశానికి తీవ్ర నష్టం జరుగుతుంది. అందుకే మన విలువైన సమయాన్ని వృధా చేయవద్దని, మనకున్నది అమృతకాలమని మోదీ అన్నారు. మోదీ అనుసరించిన విధానాలను ప్రజలు ఆదరించారని ఈ ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. ఆ విధానాలను మరింత వేగంగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలి.

## ఏ మౌలిక సదుపాయాలు ముఖ్యం?

ప్రాథమిక సదుపాయాల రంగంలో ప్రభుత్వ మదుపులకు 2022-23 కేంద్ర బడ్జెట్ గణనీయమైన ప్రాధాన్యమిచ్చింది. పెద్ద, చిన్న మౌలిక సదుపాయాల మధ్య లేదా బడా వ్యాపార సంస్థల ఉత్పత్తి పెరుగుదల, పేద ప్రజల నుంచి డిమాండ్‌ను పెంపొందించడం మధ్య ఒక సమతౌల్యతను సృష్టించాల్సిన అవసరముంది. ఉదాహరణకు మురికివాడలలో మెరుగైన మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల వసతులు, గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలో ఉచిత వై-ఫై, మరిన్ని బస్ సర్వీస్‌లు ఇత్యాది సదుపాయాలు పేద ప్రజల ఉత్పాదక సామర్థ్యాన్ని పెంపొందిస్తాయి. కాగితపు సంచులు, అగర్‌బత్తీలు మొదలైన వాటిని తక్కువ వ్యయంతో ఉత్పత్తి చేసి బడా వ్యాపార సంస్థలతో పోటీపడగల శక్తిని వారికి ఆ సదుపాయాలు సమకూరుస్తాయి. బస్ సర్వీస్‌లు అందుబాటులో ఉంటే చిన్నతరహా తయారీదారులు తమ ఉత్పత్తులను శీఘ్రగతిన మార్కెట్‌కు తీసుకువెళ్లగలుగుతారు. తద్వారా బడా వ్యాపారస్తుల యంత్రోత్పత్తులతో వారు పోటీపడగలుగుతారు. అదేవిధంగా చిన్న పట్టణాలలో ఉచిత వై-ఫై సదుపాయాన్ని సమకూరిస్తే అక్కడి నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు ఆన్‌లైన్ ట్యూషన్లతో ఉపాధి పొందగలుగుతారు. ప్రస్తుతం నెలసరి ఆదాయం కేవలం రూ.20 వేలు మాత్రమే ఉన్న డాక్టర్లు టెలిమెడిసిన్ సేవల ద్వారా మరింత అధికంగా ఆర్జించవచ్చు. అటువంటి మౌలిక సదుపాయాలు పేదల నుంచి డిమాండ్‌ను ఉత్పన్నం చేస్తాయి. బడా వ్యాపార సంస్థల అధికోత్పత్తులను సైతం లాభదాయకమయ్యేలా చేస్తాయి.ఈ నేపథ్యంలో, పెట్టుబడులను పెంపొందించడానికి చేపడుతున్న చర్యలు ఎందుకు సత్ఫలితాల నివ్వడంలేదో మనం అర్థం చేసుకోవాలి. ప్రైవేట్, ప్రభుత్వ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థ పురోగతిని వేగవంతం చేస్తాయని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తమ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఉత్పత్తితో ముడివడివున్న ప్రోత్సాహకాలను తయారీ రంగానికి అందించడం గురించి ఆమె నొక్కి చెప్పారు. ఆ చర్య వల్ల పెద్ద సంఖ్యలో ఉద్యోగాలను సృష్టించడం సాధ్యమవుతుందని ఆమె అన్నారు. అయితే, గత ఏడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వస్తూత్పత్తిరంగంలో ఉద్యోగాలు అంతకంతకూ క్షీణించిపోతున్నాయి. ఇది మనం విస్మరించలేని వాస్తవం ఉత్పత్తి కార్యకలాపాలలో రోబోల, స్వయం చాలకయంత్రాల పాత్ర పెరిగిపోవడమే అందుకు ప్రధానకారణం. ఉత్పత్తి కార్యకలాపాలలో నిపుణ కార్మికులను కాకుండా రోబోలను? ఉపయోగించుకోవడమే లాభదాయకమని పారిశ్రామికవేత్తలు విశ్వసిస్తున్నారు. ఈ పరిస్థితిలో పరిశ్రమలకు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సహకాలు, పరిశ్రమలు మరింత అధికంగా సరుకులను ఉత్పత్తి చేసినా ఉద్యోగాల సృష్టి జరగడమనేది కల్ల. డిమాండ్ పెరగదు. ఉత్పత్తి చేసిన సరుకులు కంపెనీల గోదాంలలోనే ఉండిపోవడం అనివార్యమవుతుంది.'ట్రి కిల్ డౌన్ థియరీ' (ఉన్నతవర్గాల వారికి, వాణిజ్య, పారిశ్రామికవర్గాల వారికి ఇచ్చే రాయితీలు మొత్తం మీద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తికి ప్రోత్సాహకరంగా ఉంటాయని, ఇది ఆర్థికాభివృద్ధికి, సంపద సృష్టికి దారితీస్తుందని, దీని ఫలాలు సాధారణ ప్రజలు అందరికీ అందుతాయని చెప్పే సిద్ధాంతం) మీద ఆధారపడడం చాలా ప్రమాదకరమని దివంగత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తరచు అనేవారు. ప్రాథమిక సదుపాయాల రంగంలో మదుపులు ఇతోధికం చేయడం, బడా వ్యాపార సంస్థలకు మరిన్ని ప్రోత్సాహకాలు కల్పించడం మాత్రమే సరిపోదు. సంపన్నుల సానుకూల, పేదల అనుకూల ప్రాథమిక సదుపాయాల మధ్య ఒక సమతౌల్యతను సృష్టించవలసిన అవసరం ఎంతైనా ఉంది.వై-ఫై, బస్సులు మొదలైన పేదల అనుకూల మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా మరింతగా మదుపులు చేయడం చాలా ముఖ్యం. ఎందుకంటే భవిష్యత్తులో డిమాండ్ ప్రధానంగా సేవల రంగం నుంచి మాత్రమే వస్తుంది. డిమాండ్ పెరుగుదలకు తయారీ రంగం పెద్దగా ఆస్కారం కాబోదు. ఒక కుబేరుడు, ఒక నిరుపేద మాదిరిగానే రోటీలను మాత్రమే భుజిస్తాడు. కాకపోతే పేదవాడు, సంపన్నుడి కంటే తక్కువ రోటీలను మాత్రమే తింటాడు. ప్రజల ఆదాయాలు పెరిగినప్పటికీ సరుకులకు డిమాండ్ పెరిగే అవకాశం లేదు. సేవల విషయంలో పరిస్థితి పూర్తిగా భిన్నమైనది. సంపన్నులకు టెలి మెడిసిన్, ఆన్‌లైన్ ట్యూషన్స్, సినిమాలు, అనువాదాలు మొదలైన సేవలు చాలా అవసరం. ఆన్‌లైన్ ట్యూషన్లు, టెలి మెడిసిన్ మొదలైన సేవలను ఆటోమేషన్ చేయడం అసాధ్యం. కృత్రిమ మేధ ద్వారా కూడా చేయలేం. ఆంగ్ల భాషలో ఉత్కృష్ట కౌశలాలు ఉన్న యువజనులు మన దేశంలో అసంఖ్యాకంగా ఉన్నారు. వీరు ఆయా సేవలను ప్రపంచ స్థాయిలో అందించగలరు. ఈ వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి వ్యూహంలో మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉంది. సంపన్నుల అనుకూల మౌలిక సదుపాయాలలో కంటే పేదల అనుకూల మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం మరింతగా పెట్టుబడులు పెట్టాలి. మరీ ముఖ్యంగా పేదలు తమ సేవలను ఇంటర్నెట్ ద్వారా ఎగుమతి చేయడానికి వీలు కల్పించే మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అగ్రప్రాధాన్యమివ్వాలి. దీనివల్ల బడా వ్యాపార సంస్థలు ఉత్పత్తి చేసే సరుకులకు సైతం మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుంది. అప్పుడు ఉత్పత్తితో ముడివడి ఉన్న ప్రోత్సాహకాలతో నిమిత్తం లేకుండానే ఆయా సరుకులను ఉత్పత్తి చేసేందుకు సంపన్నులు మరింతగా మదుపు చేస్తారు.

## ప్రతి పాస్టర్ కి 5వేలు గౌరవ వేతనం: డైరెక్టర్ మనోరంజని



పొన్నూరు మార్చ్15( ప్రజా పాలన ప్రతినిధి) : ఆంధ్ర రాష్ట్రంలో పాస్టర్ ల వేతనాన్ని గతంలో ఉన్న కొన్ని షరతులు వల్ల పేద పాస్టర్లు ఐదు వేల రూపాయల పథకం కింద అనర్హులు అయ్యారు. ఈ విషయాన్ని క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనోరంజన్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా సీఎం జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించి ప్రతి పాస్టర్ కు 5వేలు గౌరవ వేతనం ఇవ్వాలని ఆదేశించారని డైరెక్టర్ మనోరంజని తెలిపారు. క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ వెస్లీ మధ్యతరగతి పాస్టర్లకు అనుకూలంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.. క్రైస్తవ సంఘాలన్నీ ముఖ్యమంత్రి సానుకూలతకు హర్షం వ్యక్తం చేశారు. క్రిస్టియన్ నాయకులు మల్లెల రాజు, బెల్లంకొండ డానియల్, చేబ్రోలు పాస్టర్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ మార్కు, సీయోను, గ్రేస్ మినిస్ట్రీస్ అధినేత చేబ్రోలు రజిని సుందర్ ఆమె వెంట ఉన్నారు. ప్రతి పాస్టర్ సమీప వార్డు, గ్రామ సచివాలయా లలో ఆన్లైన్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఎన్ఆర్ఈజీఎస్ పనులు వేగవంతం చేయండి: ఎంపీడీవో దీప్తి



పొన్నూరు మార్చ్15( ప్రజా పాలన ప్రతినిధి) :గ్రామాల్లో ఉన్న జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో పనులు గుర్తించి వేగవంతం చేయాలని ఎంపీడీవో అత్తోట దీప్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గతంలో ఉన్న పెండింగ్ పనులు కొత్త పనులను గుర్తించి జాబ్ కార్డ్ ఉన్న కూలీకి పని కల్పించాలని ఆమె సూచించారు. గతంలో చేసిన పనుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది నూరు శాతం పనులు కల్పించాలని ఆమె అన్నారు. పని ప్రదేశంలో మంచినీరు టెట్ లు సామాగ్రి తదితర మౌలిక వసతులు సమకూర్చేందుకు మేస్త్రీలు ఇబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు సమావేశంలో తెలిపారు.

## గడ్డి ట్రాక్టర్ బోల్తా ట్రాఫిక్ అంతరాయం



పొన్నూరు మార్చ్15( ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం మంచాల గ్రామం సమీప జి బి సి రోడ్డుపై ఉదయం గడ్డి ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. గడ్డి ట్రాక్టర్ రోడ్డుకి అడ్డంగా పడటం వలన రోడ్డుపై గంట పాటు తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హుటాహుటిన కూలీలతో గడ్డిని తొలగించి ట్రాక్టర్ ను తీసివేశారు.

## కాన్షీరామ్ ఆశయాలు ఆచరణనీయం




రాజమహేంద్రవరం సిటీ: ప్రజా పాలన ప్రతినిధి : బహుజన సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసి బిఎస్పీ పార్టీ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించిన కాన్షీ రామ్ ఆశయాలు అచరణనీయమని బిఎస్పీ నాయకులు పేర్కొన్నారు. బిఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ 88వ జయంతి సందర్భంగా స్థానిక క్వారీ మార్కెట్ సెంటర్ లో కాన్షీరామ్ విగ్రహానికి బిఎస్పీ జిల్లా ఇన్ చార్జి పట్నాల విజయకుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాన్ని కులంతోనే జయించాలని, రాజకీయ ఆయుధంగా వాడిన ఘనత కాన్షీరామ్ది అని కొనియాడారు. కాన్షీరామ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా పాము ప్రియదర్శిని అనే బాలికతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాజమహేంద్రవరం రూరల్ ఇన్ చార్జ్ కొండపల్లి సూరిబాబు, ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర నాయకులు వైరాల అప్పారావు మాదిగ, పాము బాబూరావు, కోరుకొండ చిరంజీవి, గుమ్మడి సుజాత, మండా సుబ్రహ్మణ్యం, దమ్ము కృష్ణ, లచ్చి,పాము ప్రియదర్శిని పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వినియోగదారుల సంక్షేమ నిమిత్తం డిప్యూటీ తాహసిల్దార్‌కి వినతి



చిలకలూరిపేట:(ప్రజా పాలన) వినియోగదారుల యొక్క హక్కులను కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారుల మీద ఉందని నకిలీ ఉత్పత్తులు నకిలీ ఎన్ ఆర్ పి లు కల్తీ నూనెలు కల్తీ విత్తనాలు కల్తీ ఆయిల్ మొదలగు అంశాలపై వినియోగదారులలో అవగాహన కల్పించేందుకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, కల్తీ చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం చర్యలను చేపట్టాలని, అలాగే సినిమా థియేటర్లలో క్యాంటీన్లలో విచ్చలవిడిగా అధిక ధరలను వసూలు చేస్తున్న థియేటర్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు మురికిపూడి ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగదారుడు తమ హక్కుల గురించి వినియోగదారుల చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే మార్కెట్లో కల్తీ నివారించవచ్చని వినియోగదారులు ప్రశ్నించేతత్వాన్నిఅలవర్చుకోవాలని తాము ఖర్చు చేస్తున్న ప్రతి పైసాకు నాణ్యమైన వస్తువు పొందే హక్కు ఉందని వివరించారు. ఈ మేరకు డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.. తాహసిల్దారు స్పందించి ఈ వినతి పత్రాన్ని జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని, ప్రతి నెల వినియోగదారుల హక్కుల పై సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు ..ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్ జబ్బార్. సహాయ కార్యదర్శి భవిరిసెట్టి మణి పాల్గొన్నారు

## రాజమహేంద్రి మహిళా డిగ్రీ అండ్ పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు కు ట్రాఫిక్ సమస్యలపై అవగాహన కార్యక్రమం..




రాజమహేంద్రవరం సిటీ :ప్రజాపాలన ప్రతినిధి:రాజమహేంద్రి మహిళా డిగ్రీ మరియు పీ.జీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. 1 వ యూనిట్ మరియు 2 వ యూనిట్ లచే నిర్వహించబడుతున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం 6 వ రోజు ట్రాఫిక్ రూల్స్ మరియు సమస్యలపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మరియు ప్రజలకు అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కే. సుధాకర్ పట్నాయక్ విచ్చేసి రాజమహేంద్రవరం మున్సిపల్ కాలనీ గ్రౌండ్ దగ్గర సచివాలయం మేడ పైన ఉన్న మున్సిపల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ లో వాలంటీర్లకు మరియు మున్సిపల్ కాలనీ ప్రజలకు ట్రాఫిక్ రూల్స్ మరియు సమస్యల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్క్రీన్ పై చూపిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ని తప్పనిసరిగా పాటిస్తే ఏ విధమైన యాక్సిడెంట్లు గాని, ప్రాణ నష్టం గాని జరగదని తద్వారా కుటుంబాలు కూడా సంతోషంగా ఉంటాయని అన్నారు.అనంతరం విద్యార్థినులకు బాగా అర్థమయ్యే విధంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రాక్టికల్ గా ట్రాఫిక్ రూల్స్ ని స్వయంగా పరిశీలించడానికి కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లను ముఖ్య కూడళ్ల దగ్గరకు తీసుకుని వెళ్లి, అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ మల్లికార్జున రావు గారితో వారికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ప్రత్యక్షంగా కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ 1వ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లక్ష్మీ ప్రవీణ, 2వ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం.కె.ఎస్. ప్రసాద్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## వైసీపీ వెయ్యి రోజులు పాలనలో అభివృద్ధి శూన్యం రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



కొత్తపేట (ప్రజాపాలన ప్రతినిధి):రాజ్యాంగ వ్యవస్థలపై దాడులు, మోసకారి సంక్షేమం, ప్రభుత్వ ధనం లూటీ, ఎక్కడ చూసిన నేరాలు, ఘోరాలతో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని 25 ఏళ్ళు వెనక్కి తీసుకెళ్ళిందని సత్యానందరావు విమర్శించారు.రాష్ట్రంలో అభివృద్ధి అడుగంటి పోయిందని దోపిడీ రాజ్యం సాగుతోందని అన్నారు..బాబాయి వివేకానంద హత్యోందంతంలో విస్తుపోయే నిజాలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయన్నారు. గవర్నర్ పేరుతో నిబంధనలుకు విరుద్ధంగా అప్పులు మొదలుకొని రాష్ట్ర ఎన్నికల కమీషన్ పై దాడి, న్యాయ వ్యవస్థపై దాడి, శాసనమండలి ఛైర్మన్ పై దాడి, మీడియాపై దాడి, టీడీపీ కార్యాలయంపై దాడి ఒక్కటేమిటి రాజ్యాంగ వ్యవస్థలపైనే దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు...మద్యం పేరుతో లూటీ, ఇసుక లూటీ,సెంటు పట్టా పేరుతో పేదవాడు లూటీ, రేషన్ బియ్యం మొదలు ఎర్ర చందనం వరకూ లూటీ చేస్తున్నారన్నారు...అబద్దాలు చెప్పడంలో వైసీపీ నేతలు గిన్నిసుబుక్ రికార్డులు చాల వన్నారు. జాబు కాలెండరు మొదలుకొని రాజధాని అమరావతి వరకు నిరుద్యోగులు నుంచి రైతులు వరకు అబద్దాలుతో మోసం చేశారన్నారు.రాష్ట్రంలో ఘోరాలు, నేరాలకు కొదవ లేదని డాక్టరు సుధాకర్ మొదలు కోడెల శివప్రసాద్ లు వరకు ఎలా వేధించారు అందరికీ తెలిసిందే అన్నారు..పక్క రాష్ట్ర ప్రయోజనాలు కోసం సొంత రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటున్న చరిత్ర ఈ ప్రభుత్వానిదే అని ఎద్దేవా చేశారు..వైసీపీ వెయ్యి రోజులు పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో వెనుక బడిందని విమర్శించారు....

## మాగల్లు గ్రామ సచివాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్



నందిగామ మార్చి 15 ప్రజ్మా పాల ప్రతినిధి ప్రతిరోజు స్పందన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నంది గామ మండలం మాగల్లు గ్రామ సచివాలయ భవ నంలో స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ పి సిద్దార్థ్ కౌశల్ మాట్లాడుతూసచివాలయం మహిళా పోలీస్ సిబ్బంది స చివాలయ అధికారులు పనితీరును పరిశీలించి అ భినందించారు జిల్లాలో ప్రతి రోజూ స్పందన కార్య క్ర మం ఉంటుందని దానిలో భాగంగా రూరల్ ప్రాంతా ల్లో స్పందన కార్యక్రమాల నిర్వహణపై దృష్టి సారిం చటం జరిగినదని జిల్లా ఎస్పీ తెలిపారుసరిహద్దు చెక్పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం గా నిర్వహిం చా లని ఆదేశించారు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామ మహిళా పోలీసులు ముందస్తుగా సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని తెలిపారురాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పోలీసు వ్య వస్థను ప్రజలకు మమేకం చేయడంలో భాగంగా ఈ స్పందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో డిఎస్పీ నాగేశ్వరరెడ్డి సిఐ కనకారావు పాల్గొన్నారు.

## కల్తీసారా మరణాలపై సిట్టింగ్ న్యాయమూర్తి తో దర్యాప్తు కోరండి: లోక్ సత్తా పార్టీ



చిలకలూరిపేట(ప్రజా పాలన) పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం లో జరిగిన మరణాలు కల్తీసార వలన కాదని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావిస్తే శాసనసభ వేదికగా సిట్టింగ్ న్యాయమూర్తి తో విచారణకు ఆదేశించాలని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ మాదాసు భాను ప్రసాద్ కోరారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒకరినొకరు తిట్టుకుంటూ విలువైన అసెంబ్లీ సమావేశాల సమయాన్ని వృథా చేస్తున్నారని, కల్తీ సారా మరణాలకి ప్రభుత్వం బాధ్యత వహించాలని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటే, బాధ్యత గా సమాధానం చెప్పవలసిన మంత్రులు, అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేస్తూ సభని, ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారని మాదాసు ఆరోపించారు.మంత్రి బొత్స, ఆళ్లనాని, కొడాలి నాని, ముఖ్యమంత్రి మాటలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రభుత్వంకి లాభాపేక్ష లేదని చెపుతూనే మద్యం అమ్మకాల్లో ఈ సంవత్సరం 16,500 కోట్ల రాబడికి ప్రణాళికలు ఎలా సిద్ధం చేసారని ప్రశ్నించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే మధ్య నిషేధం కాకుండా, కఠినమైన మధ్య నియంత్రణ చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని, రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ మద్యం లేకుండా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని మాదాసు డిమాండ్ చేశారు. జరిగిన మరణాల పై నానా యాగీ చేసే బదులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి బాధిత కుటుంబాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదుకోవాలని లోక్ సత్తా పార్టీ నుండి కోరుతున్నామని మాదాసు అన్నారు.

# సంక్షేమంలో కార్మికులు




వినుకొండ మార్చి 15 (ప్రజాపాలన ప్రతినిధి): భవన నిర్మాణ రంగంలో కార్మికులు గత మూడేళ్లుగా తీవ్ర సంక్షోభంలో ఉన్నారని కార్మికులు ఐక్యంగా ఉండి ఐక్య పోరాటం ద్వారా సమస్యను పరిష్కరించుకుంటూ హక్కులను సాధించుకోవాలని సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి హనుమంత్ రెడ్డి సూచించారు. పట్టణంలోని సి ఐ టి యు కార్యాలయంలో ఆదివారం పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఏడవ మహాసభ రావట్ల తిరుమల చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల సి ఐ టి యు అండగా నిలిచి పోరాడుతుందన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి వారి సంక్షేమ పథకాలను సాధించుకోవాలని కోరారు. గుంటూరు పశ్చిమ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు అంగలకుదురు ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ పథకాలు, సాధించుకున్న హక్కులు తిరిగి పోరాటం ద్వారా పొందేందుకు అందరు ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణం, మరియు గ్రామీణ నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పప్పూరి వెంకటప్పయ్య, అధ్యక్షులుగా రావట్ల తిరుమల చారి, కార్యదర్శిగా అంగలకుదురు ఆంజనేయులు, వినుకొండ రూరల్ అధ్యక్షులుగా పుల్లారెడ్డి కార్యదర్శిగా కృష్ణయ్య లను ఎన్నుకొన్నారు. సమావేశానికి రఫీ, చిదంబరం, నాసర్ బి, నారాయణ, రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి చిన్న తిరునాళ్ల మహోత్సవం పై డిఎస్పి నాగేశ్వర్ రెడ్డి అత్యవసర సమావేశం



పెనుగంచిప్రోలుమార్చి15ప్రజాపాలనప్రతినిధి:అనిగండ్లపాడు గ్రామంలో అమ్మవారి చిన్న తిరున్నాళ్ళ సం దర్భంగా ఈరోజు గ్రామపంచాయతీ నందు ఇరు పార్టీ నాయకులతోఅధికారులతోడిఎస్పి నాగేశ్వరరెడ్డి సమావేశమై మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావర ణంలో ఎటువంటి అల్లర్లు లేకుండా అమ్మవారి పసు పు కుంకుమ బండ్లు పెనుగంచిప్రోలు చేరాలని,ఇరు పార్టీ జెండాలు లేకుండా చూడాలని, రాష్ట్రంలో పెను గంచిప్రోలు జాతర కంటే ఇంకా చాలా జాతరలు ఉ న్నాయని, కానీ ఎజాతరలో ఎక్కడా కూడా కనిపించ ని పార్టీ జెండాలు ఇక్కడ ఎందుకు కనిపిస్తున్నాయని గ్రామస్థులను ప్రశ్నించారు.ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మ వారి జాతర చేయాలని, పార్టీ పరంగా కాదని కొని యాడారుఅదేవిధంగా ఎదుటి వారిని రెచ్చగొట్టే అం శాలు చర్చించ వద్దని, ఎదుటివారి స్వేచ్ఛకు భం గం కలిగిన ఎడల కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చా రు,అదేవిధంగా అమ్మవారి పసుపు కుంకుమ బండ్లు కట్టే ప్రతివారు పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ లో పేర్లు నమోదు చేసుకోవాలనిట్రాక్టర్ తోలే ప్రతి డ్రైవర్ కి లై సెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా ట్రాక్టర్ తోలే డ్రైవ ర్ కు మద్యం అందుబాటులో లేకుండా చూడాలని, గ్రామంలోని పెద్దలందరూ యువతకు ముందుగానే ఎటువంటి గొడవలు చేయొద్దని హెచ్చరించాలని ఉద్రి క్తత వాతావరణం కొనసాగించ వద్దని హెచ్చరిం చారు ,గ్రామంలోని ప్రజలందరూ పోలీసువారికి సహకరించి ప్రశాంతంగా అమ్మవారి చిన్న తిరుణాల లో భాగంగా పసుపు కుంకుమ కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపే ట సిఐ చంద్రశేఖర్, పెనుగంచిప్రోలు ఎస్ఐ హరి ప్రసా ద్, పెనుగంచిప్రోలు తాసిల్దార్ నాగభూషణం, గ్రామ సర్పంచ్ బి.జ్యోతిబ్రహ్మం, కోటేశ్వరరావు తిరుపత మ్మ దేవస్థానం చైర్మన్ ఇంజం.కేశవరావు, దేవస్థానం ట్రస్ట్ బోర్డు నెంబర్లు,ఎంపీటీసీ పొందూరు. విజయల క్ష్మి,దేవస్థానం సిబ్బంది, గ్రామ ఇరు పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరో 30 ఏళ్ల పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం: ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ మార్చ్ 15 ప్రజా పాలన ప్రతినిధి:మ మం డలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి ఉలవలపూడి ముత్తయ్య ఆధ్వర్యంలో 50 కు టుంబాలు సోమవారం రాత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు , పార్టీలో చేరిన వారికి ఎమ్మె ల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పార్టీ కండువా లు కప్పి సాదరంగా ఆహ్వానించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో మరో 30 ఏళ్లపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం అని , ముఖ్యమంత్రి వైయస్ జగన్ సంక్షేమ పథకాల తో ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదిం చారని , ప్రజలంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంటే ఉన్నారని తెలిపారు.గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీ ర్పు కోమాలోకి వెళ్లిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం గ్రామాలు తిరు గుతూ అసత్య ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపుకుం టున్నారని , తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్పుడు నియోజకవర్గంలో నాలుగు మండలాలకు న లుగురు సామంతరాజులు ని ఏర్పాటు చేసి దోచుకో వడం దాచుకోవడం లక్ష్యంగా అవినీతి చేసి నందిగా మను భ్రష్టు పట్టించారని తెలిపారు , వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ తోనే నందిగామ అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతిని ధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక ర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని విద్యార్థికి తీవ్రగాయాలు

పొన్నూరు మార్చ్15( ప్రజా పాలన ప్రతినిధి) : వడ్లమూడి విజ్ఞాన్ కాలేజీ లో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి మందగిరి శ్రీనాద్ మధ్యాహ్నం సమయములో వడ్లమూడి అడ్డరోడ్డు వద్ద రోడ్డు దాటుతుండగా వెనుకనుండి లారీ అతివేగంగా వచ్చి ఢీకొంది ఈ ప్రమాదంలో మందగిరి శ్రీనాథ్ రోడ్డు మీద పడి అతని రెండు కాళ్ళు, చేతులకి దెబ్బలు తగిలినాయి. చికిత్స కోసం టీవీకి ఆసుపత్రి లో చేర్పించారు. చికిత్స పొందుతూ ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ కు చేబ్రోలు ఎస్ ఐ. వై సత్యనారాయణ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ




పొన్నూరు మార్చ్15( ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన బాచిన హరీష్‌బాబుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ “ మోడలింగ్ అండ్ ఆప్టిమైజేషన్ ఆఫ్ డెడ్ మెటల్ జోన్ టు మినిమైజ్ కటింగ్ అండ్ త్రస్ట్ ఫోర్సెస్ ఇన్ మిల్లింగ్ ఆఫ్ ఏఐఎస్ఐ డీ2 స్టీల్” అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని మెకానికల్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కే.వెంకటరావు గైడుగా వ్యవహరించారని పేర్కొన్నారు. ఈయన తన పరిశోధనలో 2 ఎస్‌సీఐ మరియు 2 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు ప్రచురించారు. పీహెచ్‌డీ పట్టా పొందిన బాచిన హరీష్‌బాబును విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ప్రత్యేకంగా అభినందించారు.

# ఓర్వలేకనే ఎంపీ భరత్ రామ్‌పై ఆరోపణలు



రాజమహేంద్రవరం సిటీ :ప్రజాపాలన ప్రతినిధి మార్చి 15: నిరంతరం నగర అభివృద్ధి కోసం కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ఎంపీ మార్గాని భరత్‌రామ్‌ను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుడు ఆదిరెడ్డి వాసు ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అజ్జరపు వాసు ఆరోపించారు. నగరంలోని ఆయన స్వగృహం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అజ్జరపు వాసు తెలిపారు. ఇటీవల కాలంలో ఎన్నడూ లేనివిధంగా ఈ మధ్య కాలంలో రాజమండ్రి రాజకీయాల్లో వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ఒక అలవాటుగా మారిపోయిందన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపీగా విజయం సాధించిన నాటి నుంచి భరత్ రామ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రచారం చేసేవారు ఆత్మవిమర్శ చేసుకోవాలని ఆయన సలహా ఇచ్చారు. విద్యావంతుడు, సేవాతత్పరుడుగా పేరొందిన ఎంపీ మార్గాని భరత్‌రామ్ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని, అయితే ప్రజల మన్ననలను చూసి ఓర్వలేక ఏదో కారణాన్ని చూసి ఆయన ప్రతిష్టను దెబ్బతీసేందుకు పెయిడ్ బ్యాచ్‌ని ఉపయోగించడం వాస్తవం కాదా? అని ఆదిరెడ్డి వాసును ప్రశ్నించారు. రాజమహేంద్రవరం నగరంలో చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వారు మాత్రమే ఈ వివాదాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు కొత్త బాలమురళీకృష్ణ, చెక్క నవీన్, కాలెపు దొరబాబు, ద్వారా జగదీష్, నల్లం మహాగణేష్, వల్లూరి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది : రాష్ట్ర కుమ్మర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండెపూడి పురుషోత్తం



వినుకొండ మార్చి 15 (ప్రజాపాలన ప్రతినిధి): కుమ్మర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కుమ్మర శాలివాహన కార్పొరేషన్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మండెపూడి పురుషోత్తం అన్నారు. పట్టణంలోని జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ కుమ్మర్ల ను ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుందన్నారు. కవయిత్రి మొల్లమాంబ శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించే ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు టిటిడి నిర్వహిస్తున్న మ్యాగజైన్లో కవయిత్రి మొల్లమాంబ చరిత్రను ప్రింట్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జగనన్న చేదోడు పథకాన్ని కుమ్మరుల కు సైతం వర్తింపు చేయాలంటూ ఇప్పటికే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని త్వరలోనే సీఎం అపాయింట్మెంట్ తీసుకొని కుమ్మర్ల సమస్యలను పరిష్కరించాలని కోరనున్నట్లు ఉన్నట్లు తెలిపారు.

## జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను నెరవేర్చుకోవాలి

**వైసిపి రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్**




గుడివాడ, (గుడ్లవల్లేరు) మార్చి 15: వైయస్సార్ జగనన్న కాలనీల్లో పేద ప్రజలు ఇళ్ల నిర్మాణాలను చేపట్టి తమ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్ పిలుపునిచ్చారు. గుడ్లవల్లేరులోని జగనన్న కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణ పనులను దుక్కిపాటి శశిభూషణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా దుక్కిపాటి విలేఖరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పెరిగే ఇళ్లస్థలాలు ఇచ్చి చేతులు దులుపుకున్నాయని తెలిపారు. పొలాలు, లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లస్థలాలు ఇవ్వడం వల్ల వీళ్లను నిర్మించుకునే వారు నరకయాతనను అనుభవించాల్సి వచ్చేదన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని ధనియాల పేట, వాంబే కాలనీ, న్యూ ఇందిరా నగర్ కాలనీతో పాటు పలు గ్రామాల్లోని అనేక కాలనీలు నేటికీ మౌలిక వసతులకు నోచుకోలేదని చెప్పారు. దీంతో ఆయా కాలనీల్లో ప్రజలు రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సదుపాయం, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి మాత్రం పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి పరిమితం కాలేదని చెప్పారు. ఇల్లు నిర్మించుకునే వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించడంపై దృష్టి పెట్టారని తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా లబ్ధిదారులు ఇళ్లను నిర్మించి ఉంటున్నారని చెప్పారు. వైయస్సార్ జగనన్న కాలనీల్లో పెద్దఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోందని అన్నారు. గుడ్లవల్లేరు జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు రూ. 1.80 లక్షలను ప్రభుత్వం ఇస్తోందని, ఎన్నికలతో అన్ని హంగులతో ఇళ్లు సమకూరుతున్నాయని తెలిపారు. మంత్రి కొడాలి నాని చొరవ, సీఎం జగన్మోహన్ రెడ్డి ముందు చూపు వల్ల జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల జరుగుతోందని దుక్కిపాటి శశిభూషణ్ చెప్పారు.

## అంద, వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 15: అంద, వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ గుడివాడ ఆద్వర్యంలో భాస్కర్ టాకిస్ వెనుక స్కూల్ నందు భధీరదులు,అంద, వికలాంగుల విద్యార్థులకు మిఠాయిలు, పండ్లు,బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోయ ఈశ్వర వేంకటేశ్వర రావు, కార్యదర్శి అర్జాప్రసాద్, కొసాధికారి చింత దుర్గా రామకృష్ణ, దాతలు జ్ఞాన చంద్ జైన్,మున్నలూరి రామకృష్ణ, మాజీ గవర్నర్ బొగ్గవరపు తిరుపతయ్య, బొప్పన కుటుంబరావు, లింగం చిట్టిబాబు, జోన్ చైర్మన్ మెరుగుమాల బ్రహ్మయ్య, చిన్నమ్ గంగాధర్, మాదాసు సత్యన్నారాయణ,సామి రామ్ మోహనరావు,ఉపాధ్యయ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జ్యులరీ షాప్ యజమాని ఇంట్లో చోరీ




గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి 15:బాపులపాడు మండలం ఏ.సీతారామపురం (తేలప్రోలు) జ్యూయిలరీ షాపు యాజమాని తెల్లం శ్రీనివాసరావు ఇంట్లో చోరీ గత రెండు నెలలగా వైద్య చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు. ఇంట్లో ఎవరు లేకపోవడంతోఇదే అదునుగా చేసుకుని ఇంట్లో చొరబడి బంగారం , వెండి, నగదు తో ఉడాయించిన దొంగలు పనిమనిషి చూసి ఫోను చేయటం హుటాహుటిన హైదరాబాద్ నుంచి బయలుదేరి వచ్చిన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు. ఇంట్లో నగదు అపహరణకు గురైందని తెలుసుకుని వీరవల్లి ఎస్.ఐ సుబ్రహ్మణ్యం కి ఫిర్యాదు చేశారు వీరవల్లి పోలీసులు ఇంటిని పరిశీలించాక క్లూస్ టీం సమాచారం అందించారు నివాసం ఉండే బిల్డింగ్ లోనే జ్యూయిలరీ షాపు ఉన్న సిసి కెమెరా లేకపోవడంతో దొంగలు గుర్తించటంలో ఇబ్బందులు. ఇంటి ఎదురుగా స్టేట్ బ్యాంకు ఏటీఎం సిసి కెమెరా ఫుటేజ్ పైన అధారపడాల్సిన పరిస్థితి బంగారం, వెండి,నగదు ఎంత అపహరణకు గురైందని పోలీసు విచారణ లో తెలియాల్సి ఉంది.

## పల్నాడులో పెట్రేగిపోతున్న వైసిపి కార్యకర్తలు

**మాచర్ల టిడిపి ఇంచార్జ్ బ్రహ్మారెడ్డి**



కారంపూడి.. మార్చ్15.. ప్రజాపాలన...ప్రతినిధి :దుర్మార్గ పాలనకు చెమరగితం పడేరోజులు దగ్గర పడ్డాయి అని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బ్రహ్మ రెడ్డి అన్నారు మంగళవారం మండలంలోని పేటసన్నగండ్ల గ్రామం ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలనాడు లో పోలీసులను అడ్డుపెట్టుకొని పెట్రేగి అయిపోయిన మాత్రాన రాజ్యాధికారాన్ని అప్పగించి నట్లు అని అనుకోవడం సరి కాదని ఆయన అన్నారుఉద్యోగుల సైతం ప్రభుత్వం పై వ్యతిరేకతతో ఉన్నారని ఆయన అన్నాతమ పిఆర్సి సాధన కోసం చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం కావడం హర్షనీయమని ప్రభుత్వం దిగి వచ్చేలా ఉద్యమాని చేపట్టారు అని ఆయన అన్నారు.పలనాడు ప్రాంతంలో పొలాలు ఉన్నా రైతుకు పట్టాదారు పాసుపుస్తకం పొందాలంటే ఎకరానికి 10 నుండి 15 వేల రూపాయలు చెల్లించే దుస్థితి నెలకొందని ఆయన విమర్శించారురాష్ట్రం కరువుతో విలయతాండవం చేస్తుందని రైతు పండించిన పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించా లేని దుస్థితి ఏర్పడిందని ఆయన దుయ్యబట్టారు అమ్మబోతే అరవి కొనబోతే కొరివి అన్న చందాన రైతులు దుస్థితి ఉందని ఆయన అన్నారు రాష్ట్రంలో మూడు మూడున్నర కోట్ల రూపాయలు అప్పుల ఊబిలో రాష్ట్ర ప్రభుత్వం కూరుకుపోయిందని ప్రతి విభాగంలో కూడా పన్నుల పెంపు చేశారని ఆయన అన్నారు ప్రజా వేదిక ను కూల్చివేస్తున్న నేటికీ 1000 రోజులు గడిచిందని వైసిపి పాలనకు స్వస్తి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన అన్నారు ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉన్న%శీ% లక్ష్మీనారాయణ పార్టీ సీనియర్ నాయకుడు పంగులూరు అంజయ్య చప్పిడి రాము తెలుగు యువత జిల్లా కన్వీనర్ గొల్ల సురేష్ యాదవ్ తండా మస్తాన్ జానీ కటికల బాలకృష్ణ తెలుగు యువత నాయకులు తుపాకుల రత్తయ్య శివ రబ్బాని బాజీ టి హెచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్లభాషా భీష్మాచార్యునికి డాక్టరేట్



ఒంగోలు : ఆంగ్ల భాష పై ఆసక్తి ఉన్న, ప్రతి ఒక్కరికీ ఆయన పేరు సుపరిచితం. ఆంగ్లభాషను ఆసాంతం,అర్థమయ్యే రీతిలో ,అలవోకగా బోధించడంలో ఆయనది అందెవేసిన చెయ్యి. ఉపాధ్యాయ ఉద్యోగాలకోసం కృషాజిల్లా అవనిగడ్డలో కోచింగ్ తీసుకునే, పలువురు ఉపాధ్యా య ఉద్యోగార్థులకుసైతం, మార్గదర్శకం చేసిన తుళ్లూరు వెంకటేశ్వర్లు(టీవీ సార్)ని,చీరాల, పరిసర ప్రాంత ప్రజలు ఆంగ్లభాష భీష్మాచార్యుని గా ముద్దుగా పిలుచుకుంటారు. ప్రభుత్వ ఉపాధ్యాయునిగా బాధ్యతలు స్వీకరించక ముందు, స్థానిక రామ మందిరంలోని సందీప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, గ్రామర్ స్కూల్, కోచింగ్ సెంటర్ వంటి పలు విద్యా సంస్థల వ్యవస్థాపకుని గా, కొన్ని వేలమందిని ఉన్నత ఉద్యోగ స్తులు గా తీర్చిదిద్దిన ఘనత టీవీ సార్ కే దక్కుతుంది. ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులకు సైతం, సులువుగా ఆంగ్ల బోధించే మెళకువలను తెలి యజేయడం ఆయన ప్రత్యేకత. సామాజిక సేవా దృక్పథంతో, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, విద్యార్థులలో ఆంగ్ల భాష పట్ల ఆసక్తి పెంచటం,ఆంగ్ల భాష నేర్చుకోవాలని, భాష పట్ల ఇష్టం కలిగేలా చేయడంలో ఆయన సిద్ధహస్తుడు. ఆయన వృత్తిరీత్యా గుంటూరు జిల్లా బాపట్ల మున్సిపల్ హైస్కూలు లో ఆంగ్ల భాష ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నా, ఆయన స్థాపించిన హైస్కూల్ విద్యార్థులు నేటి కీ అదే క్రమశిక్షణతో, ఉత్తమమైన ఫలితాలు సాధించడం గమనార్హం. ఆంగ్లభాషను,అర్థమయ్యేలా అలవోకగా భోదించ గలిగే నేర్పరి. ఎన్నో అవా ర్డులు, ప్రశంసాపత్రాలు, అతిథి ఉపన్యాసాలు, లెక్కలేనన్ని అవార్డులు ప్రశంసలు పొంది, పలువురు ని మోటివేట్ చేయడంలో, లెక్కలేనన్ని అతిథి ఉపన్యాసాలు ఇచ్చి ఎందరికో స్ఫూర్తి నిచ్చిన, ప్రకాశంజిల్లా చీరాలకు చెందిన ఉపాధ్యాయులు తుళ్లూరి వెంకటేశ్వర్లు(టీవీ సార్)కి, ఆచార్య నాగార్జునయూనివర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది.సులువుగా బోధించుటలో ఆంగ్లఉపాధ్యాయుని పాత్ర అనే అంశం పై, ఆచార్య ఎం.సురేష్‌కుమార్ మార్గదర్శనంలో పీహెచ్ డి పొందినట్లు టీవీ తెలియజేశారు.చీరాలప్రాంతంలో సుదీర్ఘకాలం ఆంగ్లభోధన లో పేరు గడించి న టీవీ,ప్రస్తుతం గుంటూరు జిల్లా బాపట్ల మున్సిపల్ హైస్కూల్లో ఆంగ్లఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. విద్యార్థుల యొక్క ఆంగ్ల భాషా నైపు ణ్యాభివృద్ధికి అవిరళ కృషి చేస్తూ, ఇంగ్లీష్‌గ్రామర్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్‌పై మూడు పుస్తకాలు రచించారు. సామాజిక అంశాలపై స్పందిస్తూ , ఆయన రాసిన వ్యాసాలు,వివిధ ప్రముఖ ఆంగ్ల దినపత్రికలలో ప్రచురితమయ్యాయి. అంతేకాకుండా వివిధ విద్యా సంస్థలలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై అతిథి ఉపన్యాసాలు ఇచ్చి, పలువురి ప్రశంసలు పొం దారు. గతంలో ఆయన మార్గదర్శనంలో వందల మంది విద్యార్థులు ఉద్యోగ నియామకాలు పొందారు. కోవిడ్ -19 నేపథ్యంలో కూడా నిరుద్యోగయువత నష్టపోకూడదనే భావనతో ఇంటివద్ద నుండి యూట్యూబ్ ఛానల్ ద్వారా,100కి పైగా ఇంగ్లీష్ భాషపై వీడియోలు రూపొందించి, విద్యార్థులకు ఉద్యోగార్థులకు తనవంతు చేయూత నందించారు.మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయి రాలు బి.రాజశ్రీ మరియు ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు టీవీ సార్‌కి అభినందనలు తెలియజేశారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో పాల్గొన్న జనసైనికులకు కృతజ్ఞతలు



వినుకొండ మార్చి 15 (ప్రజాపాలన ప్రతినిధి): మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం, ఇప్పటం గ్రామం లో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం చాలా అద్భుతం గా జరిగిందని, ఈ కార్యక్రమం లో సుమారు 5 లక్షల మంది పై చిలుకు జనసైనికులు పాల్గొన్నారని,ఈ కార్యక్రమానికి మన వినుకొండ నియోజకవర్గం నుండి సుమారు 70 వాహనాల లో 1500 మంది జనసైనికులు పాల్గొనటం జరిగిందని, కొంతమంది లారీల్లో,కార్ లలో, మోటార్ బైక్ లతో వెళ్లడం జరిగిందని,అందరూ కూడ సురక్షితంగా ఇంటికి చేరారని జనసేన పార్టీ నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు తెలియజేసారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 5 మండలాల జనసేన పార్టీ నాయకులకు,జనసైనికులకు,లీగల్ సెల్ నాయకులకు వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏమైన పొరపాట్లు జరిగితే క్షమించాలని కోరారు.ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ నాయకులు నక్కా రమణారావు, అడపాల అనీల్, వేముల వెంకటేశ్వర్లు, సాల్మన్ రాజు,గండికోట మణికంఠ,అసా మనోహర్, పోగుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే కరణం వెంకటేష్‌ని అవుతా..

**ఓ విద్యార్థి సమాధానంతో వైసిపి నేతలలో పెరిగిన జోరు**




చీరాల : చిన్నా నువ్వు బాగా చదువుకొని ఏమవుదామనుకుంటున్నావ్ అని, ఓ చిన్నారి ని ప్రకాశం జిల్లా వైఎస్సార్ సీపీ యువనేత కరణం వెంకటేష్ బాబు అడుగగా, ఆ విద్యార్థి టక్కున నేను ఎమ్మెల్యే కరణం వెంకటేష్ ని అవుతా...., అంటూ చెప్పిన సమాధానంతో, తొలుత అవాక్కయిన నేతలు, తదుపరి వెంకటేష్‌కు వచ్చిన గుర్తింపుకు హర్షం వ్యక్తం చేశారు. కరణం వెంకటేష్ బాబు పట్ల, చిన్నారులలో సైతం పెరుగుతున్న ఆదరణను చూసి, వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహం ద్విగుణీకృతమైంది. పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్లో రూ.50 లక్షల వ్యయంతో జరుగుతున్న భోజనశాల, గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించేందుకు, జిల్లా వైసిపి యువనేత కరణం వెంకటేష్ వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏవిధంగా చదువుకుంటున్నారో పరిశీలిస్తూ, వారితో కొద్దిసేపు ముచ్చటించారు ఈ నేపథ్యంలో ఓ విద్యార్థి నుండి వచ్చిన సమాధానమే ఇది..చిన్నా నేను కాదు.. మా నాన్న కరణం బలరాం ఎమ్మెల్యే అని, చిరునవ్వుతో కరణం వెంకటేష్ ఆ విద్యార్థికి సర్దిచెప్పేందుకు ప్రయత్నించగా ఎవరైతేనేం సార్ కరణం సారే గా ఎమ్మెల్యే అంటే మీరే కదా అంటూ చెప్పడంతో నివ్వెరపోవడం నేతల వంతయ్యింది.ఆంధ్ర మున్సిపాలిటీ హై స్కూల్ పేరాల లో 50 లక్షల రూపాయలతో జరుగుతున్నటువంటి విద్యార్థుల భోజనశాల నిర్మా ణము, 30 లక్షల రూపాయలతో గ్రౌండ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించి, దుగ్గిరాల గోపాలకృష విగ్రహదాత యన్ స్ కే మా స్టర్ కుమార్తె అల్లుడు విద్యులత, మురళీధర్‌లని శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందజేసినారు, ముక్తినుతలపటి శకుంతలమ్మ రిటైర్డ్ హింది టీచర్ కుమారుడు మోహన్ మూర్తి బహూకరించిన 40 చైర్స్‌ని, వర్చువల్ క్లాస్ రూమ్ ని ప్రారంభించి, పాఠశాల తరగతి గదులను పరిశీలించి, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి యువ నాయకులు కరణం వెంకటేష్ బాబు.విద్యార్థులతో ముచ్చటించారు.కరణం వెంకటేష్ మాట్లాడుతూ,పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.చీరాల శాసనసభ్యులు కరణం బలరాంకృష్ణమూర్తి సహకారంతో, చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ త్వరలో ఏర్పాటు చేయుటకు ప్రణాళికను రూపొందిస్తామని, విద్యార్థులు విద్యతో పాటు, క్రీడలలో కూడా రాణించాలని, తల్లిదండ్రులకు, గురువులకు పాఠశాలకు మంచిపేరును తేవాలని విద్యార్థులను సూచించారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రావు, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ డా.తాడివలస దేవరాజు, ప్రధానోపాధ్యాయుడు బేతాళ సాల్మన్‌రాజు,డి ఈ.యేసయ్య, ఏఈ రవికుమార్, కౌన్సిలర్ మల్లెలరాజశేఖర్, పేర్లి నాని, బత్తుల అనిల్, మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, కంప అరుణ్,గుంటూ రు ప్రభాకర్ , గోలి రవి, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, కరణంఫాలోయ ర్స్,ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్, గాంధీ, కృష్ణమోహన్, ,చంద్ర శేఖర్ , కుమార్ ,శ్రీను, సుశీల ,మాధవి ,ప్రసన్న ,బషీర్ ,రేవతి ,జ్యోతి, ఉపాధ్యాయ ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

## మరోసారి తన దయా గుణాన్ని చాటుకున్న చందన నాగేశ్వర్



రాజమహేంద్రవరం రూరల్ : ప్రజాపాలన ప్రతినిధి: కడియం మండలంలోని కడియపులంక గ్రామం చాకలి చెరువు వద్ద నివాసం ఉంటున్న తీపర్తి త్రిమూర్తులు మంగాదేవి గార్ల సంతానం అయినటువంటి తీప్పర్తి దేవన్ష్ వీరేష్ మూడు సంవత్సరాల వయసులో, బ్రెయిన్ లోని బ్లడ్ క్లాట్ అవ్వడం వల్ల మూడు నెలల నుంచి బాధపడుతుండగా ఆపరేషన్ నిమిత్తం సన్ స్టార్ హాస్పిటల్ నందు జాయిన్ చేయడం జరిగింది.కడియపులంక గ్రామం నాయకుల నుంచి విషయం తెలుసుకున్న రాజమహేంద్రవరం రూరల్ కో ఆర్డినేటర్ మరియు స్మార్ట్ సిటీ చైర్మన్ చైర్మన్ అయినటువంటి శ్రీ చందన నాగేశ్వర్ హాస్పిటల్ దగ్గరకు వెళ్లి తీప్పర్తి దేవాన్ష్ వీరేశ్ ను పరామర్శించి వారి బంధు మిత్రులకు ధైర్యం చెప్పి ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ బోడపాటి సత్తిబాబు , నర్సరీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి శివాజీ , పెనుమాక వెంకన్నగారు, ఆరేటి వెంకట రావు గారు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి(శ్రీరాం)చినబాబు పుట్టిన రోజు వేడుకలు



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చి15: తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు గుండ్లపల్లి(శ్రీరాం) చినబాబు పుట్టినరోజు సంధర్భంగా మచిలిపట్నం పార్లమెంట్ అధ్యక్షులు దండమూడి చౌదరి మరియు ఉపాధ్యక్షులు మోర్ల శివ మరియు పామర్రు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కేదరాశిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమానికి తన పుట్టిన రోజున పామర్రు కార్యాలయానికి ముఖ్య అతిదిగా వచ్చి కేక్ కట్ చేసిన రాష్ట్ర అధ్యక్షులు చినబాబు .ఈ కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయటం జరిగింది.....

# పట్టించుకునే నాయకులు, అధికారులు కరువయ్యారు



నరసరావుపేట.మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి :తెలుగు తల్లి ,జాతీయ నాయకులకు, అధికార యంత్రాంగం అయినా, ఏ రాజకీయ పార్టీల నాయకులైన, గౌరవం ఇవ్వాలని సమైక్య ఆంధ్ర ప్రదేశ్ ముస్లిం జేఏసీ విమర్శించారు. నరసరావుపేట టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రకాష్ నగర్ 13వ వార్డు శుక్రవారం పర్యటనలో రైల్వే స్టేషన్ రోడ్ లోని ఆర్.యు.బి.రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారే గాని, పక్కనే ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేయక పోవడం సరైనది కాదన్నారు. గత నెల ఫిబ్రవరి 20వ తేదీ ఆదివారం పర్యటనలో పల్నాడు రోడ్డులో ఉన్న మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించాలేక పోవడం శోచనీయమన్నారు. మరల తప్పులు పునరావృత్తం కాకుండా ఉండాల్సిన నాయకులకు మార్చి 11వ తేదీ శుక్రవారం పర్యటనలో ఆ ప్రాంతంలో ఉన్న తెలుగు తల్లి విగ్రహం కనిపించకపోవటం ఎంతవరకు సమంజసమన్నారు. అరవింద్ బాబుతో పాటు వారికి సలహాలు ఇచ్చే వారికి రాజకీయ అవగాహనా లేని వ్యక్తులు గా పరిగణించాల్సి వస్తుందని, లేదా జాతీయ నాయకులపై, తెలుగు తల్లి పై వివక్షత చూపిస్తూన్నట్లు భావించాల్సి వస్తుందని పేర్కొన్నారు. తెలుగు తల్లి విగ్రహానికి రంగులు వేయడం,అక్కడ ఉన్న వ్యర్థాలను తొలగించి చుట్టూ పరిశుభ్రంగా వుండే విదంగా పచ్చని మొక్కలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడం. సమంజసం కాదన్నారు పట్టణంలో ఉన్న వాటర్ ఫౌంటెన్ విషయంలో, తెలుగు తల్లి విగ్రహం విషయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు,మునిసిపల్ అధికారుల పనితీరు చూస్తుంటే ఎలాంటి లోపాలు ఉన్నాయో తెలుస్తోందన్నారు. ఎవరికి పుట్టిన తెలుగు తల్లి, ఎక్కడి నుంచి వచ్చిన తెలుగు తల్లి, ఎవరికి కావాలి తెలుగు తల్లి అంటూ నాడు ఉద్యమ సమయంలో కెసిఆర్ పరుష వ్యాఖ్యలు చేసినా సంగతి ప్రజలు మర్చిపోలేదన్నారు. మున్సిపల్ అధికారులకు జీతాల పై ఉన్న శ్రద్ధ, రాజకీయ నాయకులకు పదవుల పై ఉన్న శ్రద్ధ కొంతైనా జాతీయ నాయకుల పై, తెలుగు తల్లి పై చూపిస్తే మీరు వెళ్లే మార్గం ముందంజలో ఉంటుందన్నారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రంగం విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాలు కలుషితం కాకుండా చూడాలన్నారు.

## సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



చీమకుర్తి (ప్రజాపాలన): చీమకుర్తి మండలం దేవరపాలెం గ్రామలోని శ్రీ బూచేపల్లి కోటిరెడ్డి సుబ్బమ్మ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 10 వ తరగతి విద్యార్థులకు బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ,దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. బుచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ విధ్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందాలని విజ్ఞప్తి చేసారు .ఈ కార్యక్రమములో చీమకుర్తి పట్టణ వై సి పి నాయకులు, దేవరపాలెం గ్రామ వై సి పి నాయకులు పాల్గొన్నారు

## అద్వానంగా ఉన్న రహదారులు నిర్మించాలి



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి15: గుడివాడలో అద్వానంగా ఉన్న రహదారులు నిర్మించాలంటూ తెలుగు మహిళల ఆధ్వర్యంలో జోలె పట్టుకొని భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. పట్టణ ప్రధాన రహదారిలోని వ్యాపార దుకాణాలు, వాణిజ్య సంస్థల వద్దకు జోలె పట్టుకుని వెళ్ళిన తెలుగు మహిళలు రహదారుల మరమ్మతులకు సహకరించాలంటూ భిక్షాటన చేశారు. భిక్షాటన ద్వారా వచ్చిన నగదుతో ప్రమాదభరితంగా ఉన్న విజయవాడ రహదారికి మరమ్మతులు నిర్వహిస్తామని తెలుగు మహిళలు తెలియజేశారు.

## చేపల చెరువు లో విష ప్రయోగం



పామర్రు, ప్రజాపాలన ప్రతినిధి మార్చ్15:పామర్రు నియోజకవర్గం పెద పారుపూడి మండల పెదపారుపూడి గ్రామ పంచాయతీ శివారులోని అనంతమయి చెరువులో గుర్తుతెలియని దుండగులు విషప్రయోగం చేయడంతో సుమారు రూ. 12లక్షల విలువైన చేపలు మృతి చెందాయి. చేపలపై విషప్రయోగం చేసిన దుండగులను గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు లీజ్ దారుడు అంగిరేకుల రామకృష్ణ,తెలిపారు.

## తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

కారంపూడి...మార్చ్15...ప్రజాపాలన... ప్రతినిధి....స్థానిక పాత సినిమాలు సెంటర్ లో తెలుగుదేశం పార్టీ కార్యకర్త తాటిచెర్ల పుల్లయ్య (60)చనిపోయిన విషయం తెలుసుకొని ఆ కార్యకర్త కుటుంబాన్ని మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి పరామర్శించారు ఆయన కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారి కుటుంబానికి 20 వేలు రూపాయలు మరియు 150 కేజీల బియ్యం అందజేశారు ఇటీవల తెలుగుదేశం పార్టీ కార్యకర్త ప్రమాదవశాత్తు చనిపోవడంతో ఆ కార్యకర్త కుటుంబానికి కూడా 55 వేల రూపాయలు మరియు 100 కేజీల బియ్యం అందజేశామని వారు అన్నారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారు తెలియజేశారు

# జంగారెడ్డిగూడెం మరణాలను ప్రభుత్వ వైఫల్యంగా ఎందుకు చూపించలేకపోయారు



అమరావతి, మార్చి 15: పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో సహజ మరణాలు సంభవించాయని, మద్యం వల్ల జరిగి ఉంటే ఆ మరణాలును ప్రభుత్వ వైఫల్యంగా ఎందుకు చూపలేకపోయారని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ప్రశ్నించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. పనికిమాలిన పార్టీ అధ్యక్షుడు, పనిలేని, పసలేని చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వంపై, సీఎం జగన్మోహన్ రెడ్డిపై విషం కక్కే ప్రచారం, ప్రయత్నం చేస్తున్నాడు. దానికనుగుణంగా ఆయన రాజ గురువైన రామోజీరావు, పాయింట్ ఫైవ్ ఛానల్ బిఆర్ నాయుడు కట్టు కథలు అల్లి జంగారెడ్డిగూడెంలో గత పది రోజుల నుండి 23 మంది చనిపోయారని, వారంతా నాటు సారా తాగి మరణించారని పెద్ద ఎత్తున రాజకీయ డ్రామా క్రియేట్ చేశారు. అసెంబ్లీలో తెలుగుదేశం సభ్యులు, కాన్వాయ్ తో జంగారెడ్డిగూడేనికి చంద్రబాబు వెళ్లారు. విక్టరీ సింబల్ చూపిస్తూ శవాలకేసిన దండలను చంద్రబాబు వేసుకుని చావులను కూడా రాజకీయంగా వాడుకోవాలని ప్రయత్నించాడు. శవాలపై చిల్లర ఏరుకోవాలని ప్రయత్నాలు చేస్తున్న నలుగురు దుర్మార్గులు రాష్ట్ర ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తున్నారు. గత పది రోజులుగా వివిధ కారణాల వల్ల 60 వేల జనాభా ఉన్న జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో అక్కడ ఒక చోట, అక్కడ ఒక చోటా సహజంగా మరణం సంభవించి చనిపోయారు. దీన్ని నిర్ధారణ చేయాలన్నా బూడిద మిగిలే ఈ పరిస్థితుల్లోమన దగ్గర పేపర్లు, చూపించే టీవీ చానల్స్ ఉన్నాయని, ఏది చెప్పినా ప్రజలు నమ్ముతారు, అమాయకులని భావిస్తున్నారు.అ క్కడ మరణించిన వారిలో ఎక్కువ పేద కుటుంబాలు ఉన్నాయి. అవినీతితో సంపాదించిన డబ్బును తీసుకెళ్లి ఒక్కో కుటుంబానికి రూ.లక్ష చొప్పున ఇచ్చారు. మీ భర్త సారా తాగి చనిపోయాడు కదా ఈ లక్ష తీసుకో. నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే 25 లక్షల నష్టపరిహారం ఇస్తా. లేకపోతే జగన్మోహన్రెడ్డితో ఇప్పిస్తానని చంద్రబాబు దొంగ మాటలు చెప్పాడు. సాధారణ మరణాలను కూడా మద్యం వల్ల చనిపోయారని చెప్పే ఉచ్ఛం నీచము లేని స్థితికి ఈ 420 బ్యాచ్ రావడం దురదృష్టకరం. రాష్ట్రంలోని ప్రజలు, రాజకీయ పార్టీలు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు కుటుంబ పెద్దను కోల్పోయి, చిన్న పిల్లలు ఉన్న ప్రాంతంలో కూడా రాజకీయాల గురించి ఆలోచిస్తున్నారు. నీకు దమ్ము ధైర్యం ఉంటే నీ పేపర్లకు సిగ్గు శరం ఉంటే మూడవ తేదీన చనిపోతే మృతదేహాన్ని తీసుకెళ్ళి పోస్టుమార్టం ఎందుకు చేయించలేదని చంద్రబాబును ప్రశ్నించారు. పోలీస్ కేసు పెట్టాలి.చనిపోయిన వ్యక్తి ఫలానా చోట లిక్కర్ తాగి అనారోగ్యానికి గురై చనిపోయాడని చూపించాలి. జగన్మోహన్ రెడ్డిపై అవాకులు చవాకులు పేలడం, మీడియాను అడ్డం పెట్టుకుని పార్టీలన్నీ కలిసి ఎన్ని రకాలుగా కుట్రలు చేసినా ఆయనను దించాలని ప్రయత్నించినా అది జరగదు. ఈ రాష్ట్ర ప్రజల ఆశీస్సులు, దేవుడు ఆశీస్సులు జగన్మోహన్రెడ్డికి ఉన్నాయి. నిండు నూరేళ్ళు ముఖ్యమంత్రిగా కొనసాగుతారు. ఆయనకు పదవి అవసరం లేదని వెళ్ళిపోతే ఇటువంటి వేస్ట్ గాళ్ళు వచ్చి ఆ సీట్లో కూర్చోగలరు. ఈ సొల్లు కబుర్లు ఆపి నిర్మాణాత్మకంగా ప్రతిపక్ష పాత్ర పోషించలేకపోతే మిమ్మల్ని దేవుడు కూడా కాపాడలేడని మంత్రి కొడాలి నాని అన్నారు.

## టయోటా కిర్లోస్కర్ మోటార్ ఎంతగానో ఎదురుచూస్తున్న కూల్ న్యూ టయోటా గ్లాన్జా 'బుకింగ్స్ ప్రారంభాన్ని' ప్రకటించింది




నెల్లూరు,ప్రజాపాలన ప్రతినిధి : టయోటా కిర్లోస్కర్ మోటార్ ( టీకేఎం ) వారి కూల్ న్యూ టయోటా గ్లాన్జా కోసం 2022 మార్చి 9 నుంచి'బుకింగ్స్ ప్రారంభాన్ని ప్రకటించింది . భారతదేశంలో అత్యంత అందుబాటు ధరలకి వాహనాలు అందించే టయోటా విలువ కోరుకునే వినియోగదారులు , మొదటిసారి టయోటా వాహనాలు కొనే వారి కోసం కూల్ న్యూ గ్లాన్జా డైనమిక్ లుక్స్ ప్రత్యేకమైన టయోటా గుర్తింపుని స్టైలిష్ స్పోర్టీ డిజైన్ ని లక్ష్యంగా చేసుకుంది . కూల్ న్యూ గ్లాన్జా మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ( ఎంటీ ), అదేవిధంగా ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ లు ( ఏఎంటీ ) – రెండింటిలోనూ లభిస్తుంది . ఇది శక్తివంతమైన , ఇంధన సామర్థ్యం గల ' కే – సిరీస్ ఇంజిన్'ని కలిగి ఉంటుంది . 66 కెడబ్ల్యు ( 89 పిఎస్ ) శక్తితో , కొత్త గ్లాన్జా మెరుగైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి కొత్త , మెరుగైన , సమర్ధవంతమైన పెట్రోలు ఇంజిన్ కలిగి ఉంది . టయోటా వాహనం కలిగి ఉండటం అనే అద్భుతమైన అనుభవాన్ని పూర్తి చేయడానికి తయారు చేసిన కూల్ న్యూ గ్లాన్జాలో కారుకి , టయోటాకి కనెక్ట్ చేయడానికి ఉన్న ఫీచర్లతో నిండి ఉంది . ఈ ఫీచర్లు వినియోగదారులకు సౌకర్యాన్ని ఇవ్వడానికి రూపొందించారు .ఈసందర్భంగా బుకింగ్ ల ప్రారంభంపై టీకేఎం సేల్స్ , స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ మాట్లాడుతూ , “ అధునాతనమైన , అందుబాటు ధరల కోసం కోసం చూస్తున్నవారి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన కూల్ న్యూ గ్లాన్జాని మీకు పరిచయం చేయడం మాకు సంతోషంగా ఉంది . ఇన్ని సంవత్సరాలుగా టయోటా గ్లానాపై తమ నమ్మకాన్ని , విశ్వాసాన్ని ఉంచినందుకు మా వినియోగదారులకి మేము హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం . 2019 లో టయోటా గ్లాన్జాని ప్రారంభించడం , టయోటా ఇండియా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి , ఎందుకంటే ఈ కారు ఎంతో మంది మొదటిసారి టయోటా వాహనాలు కొనుగోలు చేసేవారిని , ఇప్పటికే ఉన్న టయోటా వినియోగదారులని ముఖ్యంగా టెర్ 2 టెర్ 3 మార్కెట్ కి తీసుకువచ్చిందన్నారు

## జలదంకి తహశీల్దార్ దళితులను అవమానించడం మంచి పద్ధతి కాదు: దళిత ఐక్యవేదిక



కావలి మార్చి 15ప్రజాపాలన ప్రతినిధి ::దళితులను అవమానించడం మంచి పద్ధతి కాదని దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో సీనియర్ దళిత నాయకులు గ్రంథం ప్రసన్న ఆంజనేయులు, దాసరి బాలకృష్ణ , మద్దెల వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ సీనా నాయక్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దాసరి బాలకృష్ణ మాట్లాడుతూ దళిత మహిళలను జలదంకి తాసిల్దార్ అవమానించడం తగదని అన్నారు.జలదంకి మండలం లోని తిమ్మసముద్రం గ్రామంలో గత 25 సంవత్సరాల క్రితం పేద దళిత కుటుంబాలకు సంబంధించిన బద్దిపూడి శైలజ, దానం పెంచలమ్మ , అన్నలూరు పద్మ అయిన ముగ్గురు దళిత మహిళలకు జలదంకి మండలం తిమ్మసముద్రం గ్రామంలో 2001వ సంవత్సరంలో ప్రభుత్వం ఆనాటి ప్రభుత్వం ఫ్యామిలీ ప్లానింగ్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న మహిళలకు ఒక్కొక్క లబ్ధిదారులకు ఎకరం చొప్పున సర్వే నంబర్ 756/డి లో మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆనాటి మండల రెవెన్యూ అధికారి పి. సూర్యనారాయణ ప్రభుత్వ పట్టాలను మంజూరు చేశారు. 2001 సంవత్సరం నుండి ఇప్పటి వరకు దళిత మహిళా లబ్ధిదారులకు హద్దులు చూపించకుండా రెవెన్యూ అధికారులు దళిత మహిళలపై చిన్నచూపు చూస్తున్నారని లబ్ధిదారులు అన్నారు.సోమవారం జలదంకి తాసిల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులను వెంటపెట్టుకుని అనేక పర్యాయాలుగా తాసిల్దార్ ను కలిసి హద్దులు చూపించమని కోరగా కనీసం సమాధానం లేకుండా దళితులు అని వివక్ష చూపుతూ అవమాన పరుస్తూ సీనియర్ దళిత నాయకులు గ్రంథం ప్రసన్న ఆంజనేయులు స్పందన కార్యక్రమానికి హాజరు కాగా దళితులకు కనీస మర్యాద కూడా లేకుండా విషయం చెప్పడానికి వెళ్లిన తాసిల్దార్ కార్యాలయంకి దళితులపై చిన్న చూపు చూస్తూ వివక్ష చూపిస్తున్న జలదంకి తాసిల్దార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జలదంకి తాసిల్దార్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు.అదే విధంగా సర్వే నంబర్ 756/డి లో దళితుల మహిళలకు ఇచ్చిన భూములకు హద్దులు చూపించాలని వారు కోరారు. లేనియెడల ప్రభుత్వ అధికారులపై న్యాయపరమైన పోరాటాలు చేయడానికి కూడా వెనుకాడమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



కావలి మార్చి 15 ప్రజాపాలన ప్రతినిధి:అక్రమంగా తెలంగాణ నుండి మద్యం అమ్ముతున్న కావలి పట్టణానికి చెందిన వాగి చర్ల పవన్ కుమార్, శానం శేషుబాబును అరెస్టు చేసినట్లు ఎఎస్పీ డి. ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పీ డి. ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన మ్యాన్షన్ హౌస్ 20 బాటిళ్లను (750 ఎం ఎల్) అమ్ముటకు ప్రయత్నం చేస్తుండగా వన్ టౌన్ పరిధిలోనే పెట్రోల్ బంక్ వద్ద పవన్ కుమార్, శేషుబాబు లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పవన్ కుమార్ హైదరాబాదులో టిఫిన్ దుకాణం నిర్వహిస్తుండగా కరోనా వలన ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో హైదరాబాదులో తక్కువ ధరలకు మద్యం కొనుగోలు చేసి పట్టణంలో ఎక్కువ ధరకు అమ్ముటకు ప్రయత్నం చేస్తుండగా సిఐ శ్రీనివాస్ రావు, ఎస్ ఐ బాజీ బాబు లు చాకచక్యంగా అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

## నూతన తరగతులకు భూమి పూజ కార్యక్రమం



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి మార్చి15: గన్నవరంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల పాఠశాలలో మంగళవారం అదనపు గదుల నిర్మాణ నిమిత్తం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. సుమారు రూ. 84 లక్షల నిధులతో నిర్మించనున్న ఈ భూమి పూజా కార్యక్రమమం జెడ్పిటిసి అన్నవరపు ఎలిజబెత్ రాణి, జెడ్పి కో అప్షన్ అభ్యులు ఎమ్.డి గౌసాని, గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య చేతులమీదుగా నిర్వహించారు. ఈ సందర్బగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రబుత్వం పాఠశాలల పై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. నాడు నేడు లో భాగంగా పాఠశాలలను సుందరీకరంగా తీర్చిదిద్దారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు ఎన్.భవాని, బాలికల ప్రదానోపాధ్యాయురాలు అనిత, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామారావు, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాద్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో ఘనంగా కాన్షీరామ్ 88 జయంతి వేడుకలు...



గుడ్లవల్లేరు,ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ప్రధాన సెంటర్ లో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 88వ జయంతి ని స్థానిక బీఎస్పీ శాఖ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ నియోజకవర్గ బీఎస్పీ పార్టీ సమన్వయ కర్త వారా పాపారావు మాట్లాడుతూ బహుజనులు ప్రలోభాలకు లొంగకుండా తమ ఓట్లను బీఎస్పీ పార్టీ ఎన్నికల గుర్తు ఏనుగు పై వేసి బీఎస్పీ పార్టీని బలపరచాలని కోరారు.అలాగే దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టి మైనార్టీ ప్రజలు అభివృద్ధి చెందాలంటే బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతాలను తప్పక ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఈ సందర్భంగా కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు రంగారావు,గుడివాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాబు,మండల కార్యదర్శి చిన్నం ఈశ్వరరావు,కోశాధికారి వినోధరావు,మద్దాల వెంకటేశ్వరరావు,పోలయ్య, మందపాటి బాబురావు,దారం నిరంజన రావు తదితరులు పాల్గొన్నారు...

## ఉరుకుల పరుగుల జీవితంతో ఒత్తిడి ఉత్పన్నం



గుంటూరు.మార్చి 15 .ప్రజాపాలన ప్రతినిధి : ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కునే పరిస్థితుల్లో ప్రతి ఒక్కరిపై ఒత్తిడి ఉత్పన్నమవుతోందని, దీనిని అధిగమించేందుకు కొంత శ్రద్ధ చూపాల్సి ఉందని ప్రఖ్యాత సైకాలజిస్టు డా. నగేష్ విద్యార్థులకు సూచించారు. గుంటూరు, పలకలూరురోడ్డులోని, విజ్ఞాన్ నిరులా మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు 'స్ట్రెస్ మేనేజ్మెంట్ ' అనే అంశంపై ప్రత్యేక సెమినార్ జరిగింది. గూగుల్ వంటి ప్రముఖ బహుళజాతి సంస్థల్లో మైండ్ లీడర్గా వ్యవహరిస్తున్న నరేష్ ఈ కార్యక్రమానికి హాజరయ్యి, ఉపన్యాశాన్ని అందించారు. ప్రతి ఒక్కరు కేవలం పనిమీదే కాకుండా కొంత మానసిక, శారీరక విశ్రాంతికి సమయం కేటాయించాలన్నారు. సమస్య ఎదురయినప్పుడు సానుకూలంగా పరిష్కరించుకునే విధానాలను అన్వేషించుకోవాలన్నారు. యోగా, వ్యాయామం, క్రీడలను ప్రతిరోజు పాటించటం వల్ల ఒత్తిడిని చాలా వరకు దూరం చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి. రాధిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఫ్యాన్స్ కి దేవరకొండ బర్త్ డే ట్రీట్ ఇదే!



యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కెరీర్ ఫుల్ స్వింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే. సక్సెస్ ల సంగతి పక్కనబెడితే అవకాశాల పరంగా యంగ్ హీరో దూసుకుపోతున్నాడు. యంగ్ హీరో ఇమేజ్ కావొచ్చు..ఆనంద్ దేవరకొండ క్రేజ్ కావచ్చు. కారణం ఏదైనా ఆనంద్ ఇంట ఆనందమే ఆనందం. ప్రస్తుతం ఆనంద్ చేతిలో మూడు నాలుగు సినిమాలు సెట్స్ లో ఉన్నాయి. 'హైవే' ..'బేబి'..'గమ్ గమ్ గణేశా' చిత్రాల్లో నటిస్తున్నాడు. ఇలా ఆనంద్ కెరీర్ సంతోషంగా సాగిపోతుంది. తాజాగా యంగ్ హీరో పుట్టిన రోజు నేడు. ఈ సందర్భంగా ఆయన హీరోగా నటిస్తోన్న చిత్రాల యూనిట్ సభ్యులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్లని రిలీజ్ చేస్తున్నారు.'బేబి' యూనిట్ రిలీజ్ చేసిన పోస్టర్ లో ఆనంద్ లుక్ రొటీన్ కి భిన్నంగా ఉంది. బ్లాక్ అండ్ వైట్ ఫోటోలో ఆనంద్ మాడిపోతున్న రోజు పువ్వును చూస్తూ ఏదో కోల్పోతున్న వైనాన్ని హైలైట్ చేసారు. రోజా ప్రేమకి సంకేతం. కాబట్టి ఆనంద్ లవ్ లో ఫెయిలైన సందర్భాన్ని అక్కడ ఫోకస్ చేస్తున్నట్లు కనిపిస్తుంది. మరి వాడిపోతున్న ఆ రోజా వెనుక కథేంటి? అన్నది తెలియాలంటే రిలీజ్ వరకూ ఆగాల్సిందే. న్యూ ఏజ్ లవ్ స్టోరీ గా తెరకెక్కుతున్న 'బేబీ' మూవీ ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.ఈ చిత్రానికి సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ పతాకంపై ఎస్ కే ఎన్– దర్శకుడు మారుతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు.అలాగే ఆనంద్ దేవరకొండ నటిస్తోన్న మరో చిత్రం 'హేవే' నుంచి కూడా పుట్టిన రోజు సందర్భంగా కొత్త పోస్టర్ ని రిలీజ్ చేసారు. హిల్ స్టేషన్ లో టూర్ ఎంజాయ్ చేస్తున్నట్లు ఉందీ పోస్టర్. కొండ రాయిపై కూర్చుని చుట్టూ అందమైన నేచర్ ని ఆస్వాదిస్తున్నట్లు కనిపిస్తుంది. యూత్ అట్రాక్షన్ లుక్ లో హైలైట్ అవుతున్నాడు. ఈ పోస్టర్ ద్వారా ఆనంద్ కు బర్త్ డే విశెస్ చెప్పింది చిత్ర యూనిట్. కెరీర్ ప్రారంభం నుంచి భిన్నమైన చిత్రాలు చేస్తున్న ఆనంద్ కు 'హైవే'మరొక కొత్త తరహా సినిమా కానుందని యూనిట్ ధీమా వ్యక్తం చేసింది. చిత్రీకరణ సహా అన్ని పనులు పూర్తిచేసి త్వరలో ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు యూనిట్ సిద్ధమవుతోంది. హైవే సైకో థ్రిల్లర్ నేపథ్యమున్న స్టోరీ. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కేవీ గుహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ఆనంద్ కి జోడీగతా మానస రాధాకృష్ణన్ నటిస్తోంది. నార్త్ స్టార్ ఎంటర్ టైన్ మెంట్స్ సమర్పణలో శ్రీ ఐశ్వర్య లక్ష్మీ మూవీస్ పతాకంపై వెంకట్ తలారి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఇక ఆనంద్ బర్త్ డేని కుటుంబ సభ్యులు నిరాడంబరంగా జరుపుకున్నారు. విజయ్ దేవరకొండ..తల్లిదండ్రుల సమక్షంలో ఆనంద్ కేక్ కట్ చేసినట్లు తెలుస్తోంది. విజయ్ ఈ ఫోటోల్లో క్యాజువల్ దుస్తుల్లో కనిపిస్తున్నాడు. ఫ్యామిలీ అంతా కలిసి దిగిన ఓ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది.'బేబి' టెక్నికల్ టీమ్: సినిమాటోగ్రఫీ: బాల్ రెడ్డి–సంగీతం: విజయ్ బుల్గానిన్– ఎడిటింగ్: ఎం.ఆర్ వర్మ ఆర్ట్: సురేష్– సహ నిర్మాత: ధీరజ్ మొగిలినేని– ఎగ్జిక్యూటివ్ నిర్మాత: దాసరి వెంకట సతీష్–చీఫ్ సహాయ దర్శకుడు: మహేష్ అలంశెట్టి–కొరియోగ్రఫీ:పొలాకి విజయ్.'హైవే' నటీనటులు–సాంకేతిక నిపుణులు: ఈ సినిమాలో అభిషేక్ బెనర్జీ.. సయామీ ఖేర్.. సత్య.. జాన్ విజయ్ తదితరులు నటిస్తున్నారు. కథ– స్క్రీన్ ప్లే– సినిమాటోగ్రఫి– దర్శకత్వం: కె వి గుహన్ సంగీతం: సైమన్ కె. కింగ్.

# తాత ని గుర్తు చేసిన తారక్..!

నందమూరి తారకరామారావు మనవడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన జూనియర్ ఎన్టీఆర్.. ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరిగా రాణిస్తున్నారు. తాత పోలికలు పునికి పుచ్చుకోవడమే కాదు.. నటనలో డైలాగ్ డెలివరీలో తాతకు తగ్గ మనవడు అనిపించుకున్నారు.తాత మీదున్న ప్రేమాభిమానంతో తారక్ తన సినిమాలలో ఆయన్ను తలచుకోవడం.. డైలాగులలో ఆయన్ను అనుకరించడం చేస్తుంటారు. ఇప్పుడు లేటెస్టుగా ఎన్టీఆర్ నటించిన 'ఆర్.ఆర్.ఆర్' చిత్రంలో కొన్ని గెటప్స్ లో తన తాతని గుర్తు చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రామ్ చరణ్ తో కలిసి ఎన్టీఆర్ నటించిన సినిమా 'ఆర్ ఆర్ ఆర్'.



యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో కొమురం భీమ్ గా తారక్.. అల్లూరి సీతారామరాజుగా చరణ్ కనిపించనున్నారు.ఆర్ఆర్ఆర్ మూవీ మార్చి 25న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో మేకర్స్ తిరిగి ప్రమోషన్స్ ప్రారంభించారు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం 'ఎత్తర జెండా' అనే ప్రచార గీతాన్ని విడుదల చేశారు. ఇందులో తారక్ – చెర్రీ డిఫరెంట్ లుక్స్ లో కనిపించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా పంచెకట్టులో తలపాగాతో ఉన్న ఎన్టీఆర్ లుక్స్ నందమూరి అభిమానులను అమితంగా ఆకర్షించాయి. కొన్ని చోట్ల అచ్చు గుద్దినట్లు తన తాత తారక రామారావుగా కనిపించారు తారక్. దీంతో తాతామనవళ్ళ ఫోటోలను పక్కపక్కనే పెట్టి ఫ్యాన్స్ వైరల్ చేసేస్తున్నారు.రాజమౌళి – ఎన్టీఆర్ కాంబినేషన్ లో గతంలో వచ్చిన 'స్టూడెంట్ నెం. 1' 'సింహాద్రి' సినిమాలో రామారావు రెఫరెన్స్ లు ఉన్నాయి. 'యమదొంగ' సినిమాలో గ్రాఫిక్స్ ఉపయోగించి ఏకంగా తారక్ పక్కన తారకరాముడితో డ్యాన్స్ చేయించారు.

ఇప్పుడు 'ఆర్.ఆర్.ఆర్' సినిమా మల్టీస్టారర్ కావడం.. మెగా ఫ్యామిలీకి చెందిన రామ్ చరణ్ మరో హీరో కావడంతో సీనియర్ ఎన్టీఆర్ ప్రస్తావన ఉండకపోవచ్చు. అయినప్పటికీ 'ఎత్తర జెండా' పాటలో జూనియర్ లుక్ తాతని పోలి ఉండటంతో నందమూరి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

# రాధేశ్యామ్ కు ఆమె వల్ల ప్రయోజనం శూన్యం


ప్రభాస్ హీరోగా రాధాకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కి ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన రాధేశ్యామ్ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయింది. ఈ సినిమా ముఖ్యంగా బాలీవుడ్ లో భారీ వసూళ్లను సొంతం చేసుకుంటుందనే నమ్మకం ట్రేడ్ వర్గాల వారు వ్యక్తం చేశారు. కానీ బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా బొక్క బోర్లా పడిందనే టాక్ వినిపిస్తోంది.బాలీవుడ్ మీడియా లో ఈ సినిమా పై నెగటివ్ కామెంట్స్ ఎక్కువగా వస్తున్నాయి. ఈ సమయంలో సినిమాలో నటించిన భాగ్య శ్రీ గురించి చర్చ కూడా అక్కడ ఇక్కడ జరుగుతోంది. ఆమె సినిమాలో ఉండడం వల్ల కచ్చితంగా బాలీవుడ్ ప్రేక్షకులు ఈ సినిమా పై ఆసక్తి కనబరుస్తున్నారని చిత్ర యూనిట్ సభ్యులు నమ్మకం వ్యక్తం చేశారు. అందుకే ఆమెను కీలక పాత్రలో నటింపజేసేందుకు గాను చాలా పారితోషికం ఇచ్చి మరీ ఒప్పించారనే వార్తలు వచ్చాయి.భాగ్యశ్రీ ఈ సినిమాలో ప్రభాస్ తల్లి పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె సుదీర్ఘ కాలంగా బాలీవుడ్ లో కొనసాగుతూ వస్తుంది. చేసిన కొన్ని సినిమాలైనా కూడా మంచి పాత్రలను ఎంపిక చేసుకుని మరీ చేస్తూ ఉండేవారు. దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకున్న భాగ్యశ్రీ కి ఈ సినిమాలో దక్కిన ప్రాముఖ్యత చాలా తక్కువ అంటూ ఆమె అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో అద్భుతమైన పాత్రలో నటించిన భాగ్య శ్రీ ఈ సినిమా చాలా నాసిరకం పాత్ర కు ఎందుకు ఒప్పుకున్నారు అంటూ కొందరు అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభాస్ తల్లి పాత్రలో కనిపించిన భాగ్యశ్రీ కి ఎక్కువ స్క్రీన్ ప్రెజెన్స్ లేదు.. అలాగే తన నటన ప్రతిభ కనబర్చేంతగా నటించేందుకు కూడా స్కోప్ కనిపించ లేదు.ఒక డాన్సర్ గా ఈమె సినిమా లో ప్రేక్షకులకు చూపించబడింది. కానీ ఆమె డాన్స్ ను కూడా ప్రేక్షకులు చూడలేదు.



మొత్తానికి భాగ్యశ్రీ వల్ల సినిమాకి కలిగింది ఏమీ లేదు.. అలాగే సినిమా వల్ల ఆమెకు ప్రత్యేకత ఏమీ దక్కింది లేదు అంటూ సినీ విశ్లేషకులు మరియు ప్రేక్షకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. భాగ్యశ్రీ గత చిత్రం తలైవి కూడా ఆమెకు పెద్దగా సంతృప్తిని ఇవ్వలేదు. కంగనా కు తల్లి పాత్రలో ఆ సినిమాలో నటించారు. ఆమె అభిమానులకు కూడా ఆ సినిమా ఏమాత్రం సంతోషాన్ని ఇవ్వలేదు. కనీసం ఈ సినిమా అయినా ఆమె అభిమానులను సంతృప్తి పరుస్తుంది అని భావించారు. కానీ ఆమె పాత్ర ఆటలో అరటి పండు తరహాలోనే ఉంది అంటూ ట్రోల్స్ వస్తున్నాయి.

# బేబమ్మ రిప్లై కోసం ఆ స్టార్ హీరో వెయిటింగ్ అట!?

సూపర్ 30 అనే హిందీ మూవీతో సినీ కెరీర్ స్టార్ట్ చేసిన కృతి శెట్టి.. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన ఉప్పెనతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. 2021 ఫిబ్రవరి 12న విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్గా నిలిచింది.ఇందులో బేబమ్మగా మ్యాజిక్ సృష్టించి ప్రేక్షకులను మిస్మరైజ్ చేసిన కృతి శెట్టి.. తన రెండో ప్రయత్నంగా శ్యామ్ సింగరాయ్ చేసింది.ఆపై అక్కినేని నాగచైతన్యకు జోడీగా బంగార్రాజు సినిమాలో నటించింది. ఇటీవలె విడుదలైన ఈ రెండు చిత్రాలు మంచి విజయం సాధించాయి. వరుసగా మూడు హిట్లతో హ్యాట్రిక్ కొట్టేసి టాలీవుడ్లో మోస్ట్ వాంటెడ్ ముద్దుగుమ్మగా మారిపోయిన కృతి శెట్టి.. ప్రస్తుతం ఇంద్రగంటి మోహన కృష్ణ దర్శకతంలో సుధీర్ బాబు సరసన ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి చిత్రం చేస్తోంది.అలాగే రామ్ పోతినేనితో ది వారియర్ నితిన్తో మాచర్ల నియోజకవర్గం సినిమాల్లో సైతం నటిస్తోంది. మొత్తానికి కెరీర్ పరంగా ఫుల్ స్వింగ్లో దూసుకుపోతున్న కృతి శెట్టికి తాజాగా మరో బంపర్ ఆఫర్ వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సత్తా చాటుతున్న కోలీవుడ్ స్టార్ హీరో సూర్య.. ఈ మధ్యే ఎవరికీ తలవంచడు(ఈటి)తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు.కానీ భారీ అంచనాల నడుమ రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. ఇకపోతే సూర్య తన తదుపరి చిత్రాన్ని బాల దర్శకత్వంలో చేయనున్నాడు. రామేశ్వరంలో ఏప్రిల్ మొదటి వారం నుంచి ఈ సినిమా చిత్రీకరణను జరుపుకోనుంది. అయితే ఈ మూవీలో హీరోయిన్గా కృతి శెట్టిని



తీసుకోవాలని భావిస్తున్నారట.ఇప్పటికే ఆమెను సంప్రదించి కథ కూడా వివరించారట. అయితే కృతి శెట్టి తన నిర్ణయం మాత్రం ఇంకా చెప్పలేదట. దీంతో ఇప్పుడు ఆమె రిప్లై కోసం హీరో సూర్య మరియు మూవీ టీమ్ వెయిటింగ్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. మరి బేబమ్మ ఈ సినిమాకు గ్రీన్ సిగ్నెల్ ఇస్తే.. కోలీవుడ్లో ఇదే ఆమెకు డెబ్యూ ఫిల్మ్ అవుతుంది.

# విశ్వక్ సేన్ సరికొత్త మూవీ కి రిలీజ్ డేట్ ఫిక్స్!




విశ్వక్ సేన్ హీరోగా విద్యా సాగర్ దర్శకత్వం లో తెరకెక్కుతున్న తాజా చిత్రం అశోక వనంలో అర్జున కళ్యాణం. ఈ చిత్రం లో విశ్వక్ సేన్ అర్జున్ కుమార్ అల్లం పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రం లో హీరోయిన్ గా రుక్సర్ దిల్లాన్ నటిస్తుంది. బీవీఎస్ఎన్ ప్రసాద్ సమర్పణ లో %ాఎజజ% డిజిటల్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని బాపినీడు మరియు సుధీర్ లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి విశేష స్పందన లభిస్తోంది.తాజాగా ఈ చిత్రం రిలీజ్ డేట్ ను చిత్ర యూనిట్ సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించడం జరిగింది. ఏప్రిల్ 22 వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం జరిగింది. ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #5+-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com